జూన్- 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా|| కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**


చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-


చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416


బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| శాశ్వత రక్షణ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| సుబుద్ధి | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| యెహోవా దక్షిణ హస్తము... | | 11 |
| సాక్ష్యము | వై.యస్.వెంకటరెడ్డి | 12 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 16 |
| బైబిలు కథలు | మామయ్య కథలు రెవ.డా||కె.జోసఫ్‌గారు | 18 |
| చరిత్రలో నమోదు... | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |


**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్న మీ అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సంవత్సరం మా అమెరికా ప్రయాణం సజావుగా సాగింది. మా సంఘ సభ్యుల, కుటుంబ సభ్యుల ప్రార్ధనల వలన మేము సురక్షితంగా మా ప్రయాణం ముగించుకొని ముందుగా అనుకున్న సమయం కంటే నెల ముందే యింటికి చేరాము. ఇంటికి వచ్చిన రెండు మూడు రోజులకు కడుపునొప్పి రావడంతో ఆస్పత్రిలో అడ్మిట్ అవ్వవలసి వచ్చింది. గాల్‌బ్లాడర్‌లో రాళ్ళు ఉండటం వలన ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్లు చెప్పటంతో హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాను. నా కుమారులు, కోడళ్ళు, మనుమలు, మనుమరాళ్ళు అందరూ నాతో ఉండటం వలన నాకు ఎంతో ధైర్యంగా, ఎంతో సంతోషంగా అనిపించింది. ఇందుకే కాబోలు దేవుడు నన్ను అనుకున్నదానికంటే ముందుగా ఇండియాకి తీసుకొచ్చాడు అనుకున్నాను. అదే అమెరికాలో అనారోగ్యంపాలై వుంటే ఎంతో డబ్బు ఖర్చుతోపాటు ఒంటరిగా వుండాల్సి వచ్చేదేమో. యింటి దగ్గర వుండబట్టి నేను ఆస్పత్రిలో వున్నప్పుడు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు నా దగ్గరకి వస్తూ ప్రార్ధన చేసి ధైర్యం చెప్పటం వలన నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. దేవునికి స్తోత్రము. ఇంతటి సంతోషాన్ని, ధైర్యాన్ని నాకు ఇవ్వడానికే నన్ను త్వరగా ఇండియాకి తీసుకువచ్చిన దేవునికి స్తుతులు స్తోత్రములు తెలియజేసుకుంటున్నాను. మీ అందరి ప్రార్ధనల వలన దేవుని సేవ చేయటానికి దేవుడు నాకు ఇంకా అవకాశం ఇవ్వడం నాపై ఇంకా బాధ్యత పెరిగినట్లు భావిస్తున్నాను. నేను ఆస్పత్రిలో వున్నప్పుడు నన్ను దర్శించి, నా కొరకు ప్రార్ధించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచినట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

8

**(అపొస్తలుడు మూడవభాగం)**

**- కొడవటికంటి**

పౌలు ముఖంలో ఇప్పుడు మెరుపు ఉన్నది. "ప్రసవ వేదన లేనిదే బిడ్డ జన్మము జరుగదు" అని లేచి నిలబడ్డాడు. ఇంటిముందు గుఱ్ఱపు బగ్గీ ఆగింది. న్యాయాధిపతులు ఇద్దరు దిగి లోపలికి వచ్చారు. వారిని చూసి అధికారి వందనం చేశాడు. వారిద్దరి ముఖాలు మాడిపోయి ఉన్నాయి. భయం వారి కళ్ళలో కనిపిస్తుంది. నిన్న సాయంకాలం న్యాయ విచారణ చేయకుండా తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి ఇప్పుడు వారు పౌలు ఎదుట నిజమైన దోషులై నిలుచున్నారు. అధికారి సహా అందరూ వారి యొద్ద నుండి ప్రక్కకు వెళ్ళిపోయారు. ఇప్పుడు పౌలు, సీల, న్యాయాధిపతులు మాత్రమే ఆ గదిలో ఉన్నారు. న్యాయాధిపతులు ఏదో మాట్లాడుతున్నారు. పౌలు ఎక్కువగా మాట్లాడలేదు. చివరగా న్యాయాధిపతులు ఇద్దరు వంగి పౌలుకి వందనం చేసి బయటకు నడచి బగ్గీలో కూర్చున్నారు. బగ్గీ కదలిపోయింది. పౌలు, సీలల యొక్క గాయాలు మానిపోవడానికి వారం రోజులు పట్టింది. ఆ వారం రోజులు లూదియ ఇంట్లోను, చెరసాల అధికారి ఇంట్లోనూ గడిపారు. దాదాపు పదిమంది ప్రభువులోనికి నడిపింపబడ్డారు. ఒక సంఘము ఏర్పడినది. వీరిలో పురుషులు ఎవరూ సున్నతి చేయబడలేదు. అసలు ఆ విషయం ప్రస్తావనకి రాలేదు. ఆరాధన క్రమము ఏర్పాటు చేశారు. అధికారి ఇంట్లోగాని, లూధియ ఇంట్లోగాని పౌలుగారు చిన్నవారితో ఎంతో దగ్గరగా కలిసిపోయేవాడు. వారితో కలసి మాట్లాడుతూ ఆటలాడుకుంటూ పాటలు పాడుకుంటూ ఉంటే తిమోతి ఎంతో సంతోషించాడు. ఏ ఇంట్లో ఉంటే ఆ ఇల్లు తన సొంతమైనట్లుగా చిన్నతనం నుండి వారి మధ్యనే జీవిస్తున్నట్లుగా కనిపించేవాడు పౌలు. ఫిలిప్పీ నుండి బయలుదేరే సమయాన పౌలు చాలా దిగులుగా ఉన్నాడు. దేవుని కొరకు తన కుటుంబాన్ని జీవితాన్ని వదులుకున్నాడు. ఇప్పుడు ప్రతి పట్టణంలోనూ, గ్రామంలోను తనకు బిడ్డలు ఏర్పాటు చేయబడ్డారు. యూరపులో స్థాపించబడిన మొదటి సంఘము ఇది. లూకా ఈ పట్టణం విషయంలో చాలా ఆసక్తి కలిగి ఉన్నాడు. పౌలుని ఇంకా కొన్ని రోజులు ఇక్కడే ఉండమన్నాడు. కాని పౌలు లూకాను మాత్రం ఇక్కడ ఉండి సంఘమును చూడమన్నాడు.

ఎగ్నేషియా రాచబాట మీదకు రాగానే ఇటు రోముకు వెళ్ళేవి, అటు ఫిలిప్పీ పట్టణానికి వెళ్ళే రాచబాట అందువల్ల ప్రయాణీకుల బగ్గీలు ఎక్కువగా తిరుగుతున్నాయి. అంఫిపొలి చేరేటప్పటికి కొంచెం ప్రొద్దుగూకింది. ఆ రాత్రి సత్రంలో పండుకొని ఉదయాన్నే ప్రయాణం. అపొల్లోనియ వెళ్ళి థెస్సలొనీక వెళ్ళాలని ఆలోచన. అంఫిపొలిలోను, అపొల్లోనియలోను యూదుల సమాజ మందిరాలు లేవు. అందువల్ల థెస్సలొనీకకు వెళ్ళాలని ఆలోచన. అంఫిపొలికి నడక మొదలైంది. లూకా తమతో కలసిరాని కొరత తిమోతి ముఖంలో కనబడుతుంది. పౌలు ప్రక్కనే నడుస్తున్నాడు. పౌలు రెండుసార్లు తిమోతిని గమనించాడు. "నడక అలవాటు లేదు కదా" అన్నాడు తిమోతితో. "అలవాటే కాని ఒక్కసారిగా పది మైళ్ళు ఆ పైన నడవలేదు. మొత్తం మీద అక్కడక్కడ ఆగుతూ వాక్యము చెప్తూ పదిహేను మైళ్ళ వరకు చాలాసార్లు నడిచాను" అన్నాడు తిమోతి. "ఏమిటి ఆలోచిసున్నావు. అమ్మ గుర్తొస్తుందా?" అడిగాడు పౌలు. "అదికాదు" అని కొంచెం సంకోచంగా ఆగి, "ఫిలప్పీలో మిమ్ములను బెత్తాలతో కొట్టటానికి వస్త్రములను తీసినప్పుడు చూశాను. మీ వీపు మీద నల్లని చారలు చాలా ఉన్నాయి కదా,

ఎందుకు" అని అడిగాడు పౌలు ముఖంలోకి చూస్తూ. పౌలు కర్ర చేతిలో నుండి మార్చుకుంటూ "ఫిలిప్పీలో బెత్తాలతో కొట్టబడుట మొదటిసారి కాదు. అంతకు ముందు రెండుసార్లు ఆ విధంగా జరిగింది" అని చెప్పాడు పౌలు. "అయితే ప్రభువు మిమ్మును దమస్కు వద్ద పిలిచినప్పుడు నేను ఈ ప్రజల వలననూ, అన్యజనుల వలననూ హింస కలగకుండా నిన్ను కాపాడెదనని చెప్పినట్లుగా మీ సాక్ష్యంలో చెప్పారు కదా! అయినా లుస్త్రలో మీరు మరణించేంత వరకు రాళ్ళతో కొట్టారు. ఫిలిప్పీలోను ఇంక రెండు ప్రదేశాలలోను మీ వీపు నాగలితో దున్నబడినట్లుగా కొట్టబడటానికి ప్రభువు ఎలా వదిలిపెట్టాడు" అడిగాడు తిమోతి. "ప్రభువు నన్ను వదలి వుండలేదు. అవి నేను కోరుకున్నవే. నేను పొందిన ప్రతి హింసలోను ప్రభువునకు బిడ్డలను సంపాదించుకున్నాను. ఒక్కసారే మరణించి ప్రభువు దగ్గరకు చేరవచ్చును. కాని ఏ విధంగానైనా అనేకులను ప్రభువు వైపునకు త్రిప్పవలెనని జీవించ ఇష్టపడుచున్నాను" చెప్పాడు పౌలు. ఆ సాయంకాలానికి అంఫిపొలి చేరారు. సముద్రానికి దగ్గరగా ఉండుట వలన అంత చలిగా లేదు. సత్రంలో కూడ మంచి వసతి ఉన్నది. "థెస్సలొనీక చాలా దూరం ఉంది కదా!" అన్నాడు తిమోతి. "దేవుడు యెహోషువతో, నీవు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను అన్నాడు కదా! ఇక్కడ నుండి మనం అడుగుపెడదాం, దేవుడు ఇదంతా మనకు ఇస్తాడు" అని నడక ప్రారంభించాడు. వెనుక నుండి చూస్తుంటే పట్టణమును ముట్టడివేయు సైనికులవలె కన్పించాడు తిమోతి తనతో కూడా తనకు తెలియకుండానే ఏదో శక్తి ఆవరించినట్లు అనిపించింది. ఆ పట్టణపు గోడ వెలుపల కూడ కొన్ని ఇళ్ళు ఉన్నాయి. మొట్టమొదట కనిపించిన ఇంటి వద్ద ఆగి ఇంట్లో వాళ్ళని పిలిచాడు. ఒక స్త్రీ బయటకు వచ్చింది. మంచినీళ్ళు అడిగాడు. ఆమె నీళ్ళు తెచ్చిన తర్వాత అందరూ త్రాగారు. అక్కడ పంచలో అరుగు మీద కూర్చుని సీలకు కూడా సైగచేశాడు. తర్వాత మోకరించాడు. తిమోతి గబగబ వీపు మీద మోపు ప్రక్కన పెట్టి మోకరించాడు. పౌలు ప్రార్థన చేశాడు. ప్రార్థన ముగించి లేచినప్పుడు ఆ స్త్రీ ఇంకా ఆశ్చర్యము నుండి తేరుకోలేదు. ఆమెకు వందనాలు చెప్పి పట్టణంలో యూదులు నివసించే ప్రదేశము అడిగి తెలుసుకొని అక్కడ సమాజ మందిరంలో ప్రవేశించారు. సమాజ మందిరపు అధికారి వారి యోగక్షేమాలు విచారించి బస ఏర్పాటు చేశాడు. మరునాడు విశ్రాంతి దినమైనందున పట్టణము చూడ వీలులేక పోయింది. సమాజ మందిరము పెద్దదిగాను, గొప్ప అలంకరణతో యుండుటను బట్టి ఇక్కడి యూదులు చాలా ధనవంతులై యుండాలి అనుకున్నాడు తిమోతి. పదిగంటలకు సమాజ మందిరములో ఆరాధన మొదలైంది. కీర్తనలు పాడిన తర్వాత ప్రవక్తల గ్రంథం చదివిన తర్వాత మందిర అధికారి పౌలును ఏదైనా బోధింపవలెనని కోరాడు. అప్పుడు క్రీస్తు శ్రమపడి మృతులలో నుండి లేచుట అగత్యమనియు నేను మీకు ప్రచురము చేయు ఈ యేసే క్రీస్తై యున్నాడనియు లేఖనాలలో నుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పు చున్నప్పుడు కొందరు కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి కూడా పౌలు జవాబు చెప్పాడు. ప్రార్థన ముగిసిన తర్వాత యాసోను అనే యూదుడు పౌలు దగ్గరకు వచ్చి తన యింటిలో బస చేయవలెనని ఆహ్వానించాడు. అప్పుడు సమాజ మందిరము నుండి బయలుదేరి యాసోను ఇంటిలో బసచేశాడు. క్రీస్తు పూర్వము 31వ సంవత్సరము లో కైసరు ఔగుస్తు ఐగుప్తురాణి క్లియోపాత్రతో యుద్ధం చేసి నప్పుడు థెస్సలొనీక ప్రజలు ఆయనకు చేసిన సహాయానికి కైసరౌగుస్తు ఈ పట్టణమును స్వతంత్ర దేశంగా చేశాడు. రోమాకు వెళ్ళే రాజబాట మీద కట్టబడిన పట్టణమైనందున గొప్ప వ్యాపార కూడలిగా ఏర్పడినది. ఇచ్చటి యూదులు వ్యాపారం చేసి చాలా ధనవంతులయ్యారు.

అరిస్తర్కు అనే యూదుడు ప్రభువు వాక్యము నంగీకరించాడు. అతను దేరాలు వృత్తిగలవాడైనందున

పౌలు పగలంతా అతని కర్మాగారంలో డేరాలు కుట్టుచూ అక్కడ పని చేస్తున్నంతసేపు మిగిలిన పని వారందరికిని ప్రతిదినము వాక్యము చెప్తుండేవాడు. ఈ విధంగా అక్కడ అద్భుతమైన రక్షణ కార్యక్రమము మొదలైంది. అప్పుడు గ్రీకు దేశస్థులలో చాలామంది విశ్వసించి సంఘములో చేర్చబడినందున, ఈ నూతన విశ్వాసమునుబట్టి ఆ పట్టణములో గొప్ప ఉజ్జీవము కలిగింది. అయితే స్థిరనివాసమేర్పరచుకొని సమాజ మందిరములో ఉన్నత పదవులు కలిగిన యూదులు పనిపాటలులేని కొందరు దుండగులను ఏర్పరచుకొని గుంపు కూర్చి పట్టణమెల్ల అల్లరి చేయుచు యాసోను ఇంటికి వచ్చి పౌలును సీలను పట్టుకొనవలెనని ఆ యింటిలో ప్రవేశించారు. ఆ సమయంలో పౌలు సీలలు ప్రక్కనున్న గ్రామానికి బయలుదేరారు. అందువల్ల వీరు యాసోను మీదకు దొమ్మిగా వచ్చి అతనిని న్యాయాధిపతుల యొద్దకు తీసికొని పోవుటకు ప్రయత్నం చేస్తుంటే కొందరు సహోదరులు అడ్డుకున్నారు. ఈ త్రొక్కిసలాటలో జనులు ఇంకా అమితంగా పోగయ్యారు. ఇంతలో యాసోను క్రింద పడిపోతే వారు అలానే ఈడ్చుకుంటూ పట్టణ న్యాయశాలకు వచ్చారు. అప్పటికే పౌలు, సీల, తిమోతి అక్కడకి చేరియున్నారు. ఈ సంగతి ముందుగానే తెలుసుకున్న న్యాయాధిపతులు అక్కడే నిలబడి ఉండటంతో అందరూ కొంత నిమ్మళించుకొని ఆ గుంపులో ముఖ్యుడైన జనాకస్ అనే అతను న్యాయాధిపతుల దగ్గరకు వచ్చి నమస్కారం చేసి "భూలోకమును తల్లక్రిందులు చేసిన వీరు ఇక్కడికి కూడా వచ్చియున్నారు. యాసోను వీరిని చేర్చుకొని యున్నాడు" అని పౌలు వైపు చూపిస్తూ "వీరందరూ యేసు అను వేరొక రాజున్నాడని చెప్పి కైసరు చట్టములకు విరోధంగా నడచుకొనువారు" అని అనగానే జనులంతా ఒక్కసారిగా పెద్దగా అరిచారు. అక్కడ ముఖ్య న్యాయాధిపతి యాసోనును దగ్గరకు పిలిచి "ఇది నిజమేనా?" అని అడిగాడు. యాసోను దుస్తులు చినిగిపోయి ఉన్నాయి. వాటిని సరిచేసికొని న్యాయాధిపతికి నమస్కరించి "తమరు సమాధానంగా విచారించిన యెడల ఇది తప్పుడు అభియోగము అని తెలుస్తుంది" అని చెప్పాడు. "అట్లయితే వారికి జామీను ఇచ్చి రేపు నువ్వు వచ్చి మాకు వివరించు" అన్నాడు. ప్రతుల మీద సంతకం చేసి సైనికులు తోడురాగా అందరూ యాసోను ఇంటికి వచ్చారు. అందరూ మౌనంగా ఉన్నారు. అరిస్తర్కు లేచి నిలుచుంటే అందరూ అతని వైపు చూశారు. "జనాకస్ ఈ అల్లరి రేపుటకు కారకుడు. కాని అతని వెనుక చాలా ధనవంతులైన యూదులు ఉన్నారు. వీరు అతనికి చాలా డబ్బు ఇచ్చినందున ఆ డబ్బులో కొంతభాగం పనిపాటలు లేని పోకిరి వారికి ఇచ్చి ఇంత రభస చేయించాడు. అతను అతి దుర్మార్గుడు కనుక ప్రస్తుతానికి సహోదరులు ఈ రాత్రి వేరొక పట్టణానికి వెళ్ళుట మంచిది" అన్నాడు.

అందరూ సమ్మతించిన తరువాత తిమోతి సామాను సర్దుకొని కొందరు సహోదరుల వెంటరాగా సముద్ర తీరానికి వచ్చి ఒక చిన్న పడవను బాడుగకు మాట్లాడుకొని బెరయకు బయలుదేరారు. రాత్రివేల ప్రయాణం. పడవవారు మంచు పడకుండ పైన తడిక వేశారు. చల్లగాలి వీస్తుంది.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా**

**Name** : **K. Joseph**
**A/c Number** : **1 0 9 5 7 3 8 0 3 5 3**
**Bank** : **State Bank of India**
**Main Branch, Ongole**
**IFSC Code** : **SBIN0000890**

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# దేవుడు-సిరి

రాజులను జయించి తిరిగి వస్తున్న అబ్రాహామును షాలేము రాజైన మెల్కీసెదకు రొట్టెను, ద్రాక్షారసమును తీసుకొనివచ్చి ఆశీర్వదించాడు. అబ్రాహాము అతనికి అన్నిటిలో పదియవవంతు ఇచ్చెను. యాజకునిగా వచ్చిన మెల్కీసెదకుకు, అబ్రాహాము దేవుని పేరిట అన్నిటిలో దశమభాగము ఇచ్చాడు.


అబ్రాహాము మనుమడు యాకోబు. యాకోబు సాధువై గుడారాలలో నివశించుచుండెను. 16 సం॥ల వయస్సు వచ్చే వరకు యాకోబు అబ్రాహాము దగ్గరే పెరిగాడు. యాకోబుకు 60 సం॥లు వయస్సు దాటే వరకు వివాహము చేసుకోలేదు. తన తల్లి యొక్క ఆజ్ఞను అనుసరించి తన తండ్రి వద్ద నుండి ఆశీర్వాదములు గ్రహించి తల్లిదండ్రుల ఆజ్ఞ ప్రకారం పద్దనరాముకు ప్రయాణమయ్యాడు. దారిలో ఓ రాత్రి దేవుని దర్శనం చూచాడు. తెల్లవారిన తర్వాత దేవునికి ప్రార్ధించి, ముగింపులో దేవునితో నీవు నాకిచ్చు యావత్తు నుండి పదియవవంతు నిశ్చయంగా నేను చెల్లించెదను అని మ్రొక్కుకున్నాడు. చెల్లించడం అంటే ఇతరులకు ఉచితంగా ఇచ్చేదానం కాదు. మనం ఎవరికైనా ఏదైనా అచ్చి యున్నప్పుడు వారికి మనం చెల్లిస్తాము అంటే చెల్లు – ఇస్తాము. దేవుని దగ్గర నుండి తీసుకొనిన వాటిలో మనం మళ్ళీ దేవునికి పదియవభాగం ఇవ్వడమేమిటి? అబ్రాహాము అయితే దేవుని పేరిట ఎదురుగా ఉన్న మెల్కీసెదకు అనబడిన సర్వోన్నతుడైన దేవుని యాజకునికి ఇచ్చాడు. యాకోబు ఒంటరిగా ఉన్నాడు. చేతి కర్ర తప్పితే అతని వద్ద ఏమి లేదు. ఏమీ లేనప్పుడు అతనికి అబ్రాహాము ద్వారా సంప్రాప్తించిన దేవుని మీద విశ్వాసమున్నది.

దేవుడు బీదవాడు కాదు. దేవుడే యాకోబుకు ఆహారం, వస్త్రం ఇవ్వాలి. అలా ఇస్తే వాటిలో పదవభాగం మళ్ళీ దేవునికే ఇస్తానని ఒప్పందపడుతున్నాడు. దేవుడు ఇతనికి నేనిచ్చిన వాటిలో నాకు దశమభాగం ఇవ్వమని ప్రసంగం చేయలేదు. నీవిచ్చే దశమభాగము డబ్బుతో నా సువార్తికులు – సేవకులు బ్రతుకుతారయ్యా. నేను వాళ్ళకివ్వడానికి నా దగ్గర డబ్బులు లేవయ్యా! అని అనటం లేదు. మానవులకు దేవుడిచ్చిన ఆజ్ఞలు అన్నీ వాటిని అనుసరించడానికే! అప్పుడు వారు జీవిస్తారు. ద్వితియోపదేశకాండము 8:3 ప్రకారం ఆహారము వలననే కాక, యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన నరులు బ్రతుకుదురు అని నీకు తెలియ జేయుటకు... అని చెప్పియున్నాడు. కనుక దేవుడు మనకిచ్చిన ఆజ్ఞలన్ని అవి దేవునికొరకు కాదని, వాటివలన మనం జీవిస్తామని దేవుడు సెలవిస్తున్నాడు.

నేను సేవచేసే చోట లేక నాకు పరిచయమైన తరువాత ఆప్తులుగా ఎంచబడినవారిని –నీవు దశమభాగము తీస్తున్నావా? అని అడిగినప్పుడు చాలామంది సంతృప్తి కరమైన జవాబు ఇవ్వలేదు. అయితే మా పాఠకులకు విజ్ఞప్తి ఏమిటంటే – దశమభాగము ఖచ్చితంగా వేరుపరిచేవారిని గమనించండి, అడగండి, వారి జీవితాలు ఎలా ఆశీర్వదించబడినవో! ఇంతకంటే మనకు నిదర్శనము ఏమి కావాలి?

డాక్టర్లు కాని, లాయర్లు కాని మనకిచ్చే సలహాలు మన మంచి కొరకేనని మనం తప్పకుండా నమ్ముతాము. అదేవిధంగా దేవుని ఆజ్ఞలు పాటించడానికి అవి కష్టంగా కనిపించినా వాటిని మనం కూడా ఆచరిస్తే ఆ దీవెన మనం అనుభవించిన తర్వాత మనం కూడా ఇతరులతో ఆ దీవెన పొందాలని వారికి చెబుతాము.

యాకోబు దేవునితో దశమభాగము ఒప్పందము చేసుకున్నాడు. పద్దనరాములో అతని అభివృద్ధికి అతని మామ లాబాను ఎన్నో అసాధ్యమైన అడ్డంకులు కల్పించాడు. కాని దేవుడే తన తరపున పనిచేసి అతని ఆస్తిని లెక్కించలేనంతగా అభివృద్ధి చేశాడు. యాకోబు తన అన్నకు కానుకగా పంపిన వాటి విలువ ఇప్పటి లెక్కలో రెండున్నర కోట్ల రూపాయలు. అతను పద్దనరాము నుండి తిరుగు ప్రయాణంలో – నా చేతి కర్రతో మాత్రమే ఈ యోర్దాను దాటితిని. ఇప్పుడు నేను రెండు గుంపులైతిని అని ప్రార్థన చేశాడు. యాకోబును ప్రేమించిన దేవుడు నన్ను నిన్ను అదే మోతాదులో ప్రేమిస్తున్నాడు.



రెవ.డా॥ కె.జోసఫ్

1

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

**రక్షణ యొక్క శాశ్వత భద్రత** అనగా రక్షింపబడిన వ్యక్తి ఎన్నటికిని తన రక్షణను పోగొట్టుకొనదు అనునది ఒక గొప్ప అంశము. ఇది పరిశుద్ధ గ్రంథములో విశేషంగా విశదీకరించ బడినది. పరిశుద్ధ గ్రంథములోని ముఖ్య అంశాలను అనగా దేవుని సంకల్పములను, ప్రణాళికలను వాటి పనితీరును మనం గ్రహించగలిగితే ఈ **శాశ్వత భద్రత** అను సత్యము మనకు స్పష్టంగా కనబడుతుంది. ఇంకొక విధంగా చెప్పా లంటే! ఒకసారి రక్షింపబడిన వ్యక్తి తాను పాపం చేసినప్పటికీ ఆ పాపమునకు శిక్ష అనుభవిస్తాడే గాని నిత్యజీవమును పోగొట్టుకొనడు. ఈ మాట చదువగానే కొంతమందికి ఈ పుస్తకం మూసివేయాలనిపిస్తుంది కదూ! దయచేసి ఆ పని మాత్రం చేయకండి. పరిశుద్ధ గ్రంథములోని గొప్ప సాక్ష్యాలతో ఈ సంగతిని తదుపరి భాగములలో ఋజువు చేయబడు తుంది. మేము ఋజువు చేయలేకపోతే అప్పుడు ఈ పుస్తకమే మూసివేస్తాము.

అసలు రక్షణ పొందిన వ్యక్తి పునరుత్థానమైన తరువాత మొదట క్రీస్తుయేసు వేయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించి ఆ తరువాత నిత్యజీవములోకి ప్రవేశిస్తాడు. అనగా రక్షింప బడినవారు వెయ్యేండ్ల పరిపాలనలోను, ఆ తరువాత నిత్యజీవ మునకును అర్హులు. క్రీస్తు యొక్క వెయ్యేండ్ల పరిపాలననే దేవుని రాజ్యమని, పరలోకరాజ్యమని బైబిలులో తర్జుమా చేయబడింది. అయితే నిత్యజీవము అనేది రాజ్యము కాదు అది ఒక స్థితి.

వెయ్యేండ్ల పరిపాలనలోనే విశ్వాసులు తమ క్రియలకు తగినట్లుగా అనగా వారు రక్షించబడిన తరువాత క్రైస్తవ జీవితంలో వారు నడిచిన తీరును బట్టి ఫలములుగాని, శిక్షలు గాని పొందుతారు. నిత్యజీవమనేది దేవుని కృపలో మన విశ్వాస మునుబట్టి ఉచితంగా లభించునది. క్రియల వలన కాదు (ఎఫెసి. 2:8,9).

వెయ్యేండ్ల పరిపాలన, నిత్యజీవము ఈ రెండింటిని ఒకదానికొకటి కలిపి బోధించుట వలననే ఈ తికమక అంతా ఏర్పడినది. అంటే రక్షణను పోగొట్టుకుంటామనే భావం విశ్వా సులలో ఏర్పడినది. ఏది ఏమైనా ఒక చిన్న పుస్తకంలో ఈ సత్యాలన్నీ ఇమడ్చుటం కష్టమే! అయినప్పటికి ఈ అంశం మీద పూర్తి వివరణ ఇచ్చుటకు పరిశుద్ధాత్మ దేవుడు మాకు సహాయపడినందుకు చాల ఆనందిస్తున్నాము.

పరిశుద్ధ గ్రంథమును తర్జుమా చేయుటలో కూడా చాలా పొరపాట్లు జరిగినవి. దానికి కారణము వ్యాఖ్యాన పాలన సూత్రాలను తర్జుమా చేయువారు పాటించక పోవడం. లేఖన వాక్యభాగాలు తర్జుమా చేయునపుడు ఈ క్రింది విషయాలను పరిగణలోనికి తీసుకోవాలి.

1. వాటి సాంస్కృతిక సందర్భాన్ని గమనించాలి.
2. వాటి చారిత్రాత్మకమైన పరిస్థితులు పరిగణలోనికి తీసుకోవాలి.
3. ఏ సందర్భంలో చెప్పబడినవో గమనించాలి. (ఇది చాలా ముఖ్యం)
4. పరిశుద్ధ గ్రంథము యొక్క మూల ఉద్దేశం గమనించాలి
5. మరి ముఖ్యంగా గ్రహించడానికి కష్టముగా వున్న వాక్య భాగాలను ఆ అంశము మీద తేటగా వున్నట్టి ఇతర లేఖనాలతో పరిశీలించాలి.

దేవావేశము వలన కలిగిన దేవుని వాక్యము (2తిమో. 3:16; 2పేతురు 1:21) తనకు తానే విభజించుకొనదు. ఒక వాక్యభాగం మరొకదానికి భిన్నంగా కనబడితే మన గ్రహింపులో తేడా ఉన్నదన్న మాట. ఒక వచనము సరిగా అనువదించబడలేదన్న మాట. కాలమునకు, స్థలమునకు మనలాగా పరిమితం కాని వాడగు, సర్వజ్ఞానము గల శాశ్వత దేవుని అనంతమగు వాక్యముతో మనము వ్యవహరించుచు న్నామని గుర్తుంచుకోవాలి.

తన మహిమ నిమిత్తము యుగములకు పూర్వమే

నిర్ణయించబడి మర్మముగా వున్న దేవుని జ్ఞానమును ప్రకృతి సంబంధమైన పురుషుడు గ్రహించలేడు (1కొరింథి. 2:14). విశ్వాసి యొక్క ఆత్మయందు నివసించు దేవుని ఆత్మతో, విశ్వాసి యొక్క ఆత్మ సంభాషించుచుండగా మాత్రమే దేవుని కార్యములు అర్ధము కాగలదు (దేవుని ఆత్మ మాత్రమే లోతైన మర్మములను పరిశోధించి తెలుసుకొనగలడు). ఆయనను ప్రేమించువారి కొరకు దేవుడు సిద్ధపరచి వుంచినవి ఆత్మ మూలముగానే వివేచింపబడి బోధించబడతాయి కాని ప్రకృతి సంబంధమైన మానవుని ఆలోచనలతో, తలంపులతో దేవుని కార్యములను గ్రహించలేము (1కొరింథి. 2:9). దేవుని తలంపులు మన తలంపుల కంటే హెచ్చుగా ఉంటాయి. భూమి కంటే ఆకాశములు ఎంత ఉన్నతముగా ఉన్నాయో అంత ఉన్నతమైనవిగా ఉంటాయి (యెషయా 55:8,9). కాబట్టి ఆయనను గూర్చిన జ్ఞానము కొరకును, జ్ఞానాత్మ కొరకును, ప్రత్యక్షత కొరకును, ప్రార్ధన పూర్వకంగా దేవుని వాక్యమును ధ్యానించుకోవాలి. మర్మమైయున్న దేవుని సంగతులను ఆత్మీయమైన గ్రహింపు వలననే మనము తెలుసుకొనగలము (1కొరింథి. 2:10-13; ఎఫెసి. 1:17; కొలస్సీ. 1:19-13). ఈ వ్యాసంలో ఇవ్వబడిన వచనాలన్నింటిని జాగ్రత్తగా ధ్యానం చేయవలసినదిగా కోరుచున్నాము. సరిగా గ్రహించునట్లుగా పరిశుద్ధాత్ముడు మనకు సహాయపడును గాక!

పాత నిబంధన మొదట హెబ్రీ భాషలో వ్రాయబడినది. ఇది ఇశ్రాయేలీయుల భాష. క్రొత్త నిబంధన యావత్తు మొదట గ్రీకు భాషలో వ్రాయబడినది. అది యేసు జీవించిన కాలంలో వాడుకలో వున్న గ్రీకు భాష. అప్పట్నుండి బైబిలు ఎన్నో భాషల లోనికి, మన తెలుగు భాషలోనికి కూడా అనువదింపబడినది. పరిశుద్ధ గ్రంథంలో విశ్వాసి రక్షణ యొక్క నిత్య భద్రతను గురించి విశదంగా, స్పష్టంగా చెప్పబడిన లేఖనాలు ఎన్నో వున్నాయి. అందులో కొన్ని లేఖనాలు తప్పుగా వ్యాఖ్యానం చేయబడినవి (చేయబడుతున్నాయి). దీనికి కొన్ని కారణలు ఏవనగా-

1. దేవుని రాజ్యము గురించి అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలన గురించిన సత్యముల యెడల సరైన దృష్టి అవగాహన లేకపోవుట. విశ్వాసి యొక్క క్రైస్తవ జీవన విధానములో అతను నడిచిన నడవడికకు తగిన బహుమానం గాని, శిక్షగాని ఈ వెయ్యేండ్ల పరిపాలన అనగా దేవుని రాజ్యములోనే ఉంటుంది కాని శాశ్వతంగా తప్పిపోవటంతో ఏ సంబంధము లేదని గ్రహించకపోవడం (ఈ విషయం తరువాత పేజీలలో వివరించబడినది).

2. రక్షణ విషయంలో ధర్మశాస్త్రమును, కృపను కలిపి బోధించుట వలన కృపచేతనే రక్షణ అను ముఖ్యమైన సత్యమును నిరాకరించుట.

3. చర్చితో ఇశ్రాయేలును కలిపి తికమక పెట్టుట.

4. ఆదికాండము 1:26,27లో వ్రాయబడినట్లు ఏలుట కొరకు దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. ఇది దేవుని శాశ్వత సంకల్పమను విషయంపై అవగాహన లేకపోవుట (ఇది గ్రహించకపోతే పరిశుద్ధ గ్రంథం స్పష్టంగా అర్ధం కాదు).

5. శాశ్వత జీవము అనగా నిత్యజీవము అనునది దేవుని యొక్క కృపలో ఉచిత వరమని గ్రహించకపోవుట. క్రీస్తు యొక్క తీర్పు సింహాసనము యెదుట విశ్వాసులు మాత్రమే పోగుచేయ బడి వారివారి క్రియలనుబట్టి అనుకూల, ప్రతికూల బహుమా నాలు పొందుతారు కాని నిత్యజీవములో కాదు అనే గ్రహింపు లేకపోవుట (2కొరింథి. 2:10).

6. విశ్వాసికి దేవునికి ఉన్న సంబంధము సరిగా గ్రహించకపోవుట. విశ్వాసి ఆయన వలన పుట్టిన శిశువు. అనగా నూతన సృష్టి మరియు కుమారుని సారూప్యమునకు అనుగుణంగా ఉండుటకై ముందుగానే అనగా జగత్ పునాది వేయబడక మునుపే నిర్ణయింపబడెనని ఎరుగక పోవుట.

7. క్రీస్తు చేసి ముగించిన కార్యమునందు మన రక్షణ కొరకైన గొప్ప సంగతులు ఇమిడి వున్నవని గ్రహించకపోవుట. ప్రభువైన యేసు సిలువలో వ్రేలాడుతూ ఆఖరిగా 'సమాప్తమైనది' అని పలికినపుడు యోహాను 3:16లోని ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. దేవుని సంకల్పమును పూర్తిచేశాడు. మానవ జాతి యొక్క రక్షణ మరియు విమోచన కొరకు తండ్రి ఆయనకు అప్పగించిన కార్యమును సంపూర్తి చేశాడు. కాబట్టి దేవునికి సంబంధించినంత వరకు ఆయన శాశ్వతమైన దృక్పధముతో విశ్వసించిన వారందరకి ఆ బలియాగము వలన నిత్యజీవము అనుగ్రహించ బడినది. ఈ సత్యము క్రైస్తవులు గ్రహించనంత వరకు తిరిగి జన్మించిన క్రైస్తవుడు క్రైస్తవ జీవన విధానములో తాము చేసిన తప్పుల వలన నిత్యజీవమును పోగొట్టుకుంటారు అని నమ్ముట వైపునకు మొగ్గుతారు. **(ఇంకావుంది)**

**స్త్రీల విభాగము**

# సుబుద్ధి



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

జ్ఞానియైన సొలోమోను స్త్రీని గురించి ఇచ్చిన సాక్ష్యము సుబుద్ధిగల భార్య యెహోవా యొక్క దానము సామెతలు 19:14. జ్ఞానవంతురాలు సుబుద్ధిగల స్త్రీ తన ఇల్లు కట్టును సామెతలు 14:1

ఆదామును చేసిన దేవుడు పురుషునికి సాటియైన సహాయము కొరకు స్త్రీని చేశారు. స్త్రీని ఆదామును చేసినట్లుగా మట్టితోటి చేయలేదు. ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకుతో స్త్రీని నిర్మించారు. ప్రక్కటెముకతో చేయబడినందున పురుషునికి సహచర్యం కోసం సహవాసం కోసం పురుషునికి సాటియై నదిగా సృష్టింపబడినది. ఇంటికి దీపం ఇల్లాలే. దీపం లేని ఇల్లు చీకటి. దీపం జ్ఞానానికి సాదృశ్యం. ఇల్లాలికే జ్ఞానము లేకుంటే ఇల్లాలు ఉండి కూడ ఆ ఇల్లు చీకటి జ్ఞానంగల స్త్రీ ఇంటికి వెలుగైతే అజ్ఞానంగల స్త్రీ ఇంట్లో కలహాలు దుఃఖాలు సృష్టిస్తుంది. ఇంటికి దీపం ఇల్లాలుగా ఉండాలంటే జ్ఞానం కలిగివుండాలి. జ్ఞానమంటే క్రీస్తు. క్రీస్తుగల స్త్రీ దైవస్వభావం గల స్త్రీ తన ఇల్లు చక్కబెట్టుకుంటుంది. అటువంటి స్త్రీ తన భర్త పిల్లలు పనివారి చేతపొగడ బడుతుంది.

పరిశుద్ధ గ్రంథములో సమూయేలు 25వ అధ్యా యంలో అటువంటి సుబుద్ధిగల స్త్రీని మనం చూడగలము. ఆమె పేరు అబీగయేలు. స్త్రీలందరికి ఆదర్శమూర్తి. కుటుం బాలలో సహజంగా జరిగే అపాయకరమైన సంఘటనలు ఎలా ఎదుర్కోవాలి ఆ విషయాలలో అబీగయీలు ఆదర్శం. అబీగయీలు భర్త పేరు నాబాలు. నాబాలు మోటువాడు దుర్మార్గు డునై యుండెను. దైవసేవకుడైన దావీదు అరణ్యములో ఉన్నపుడు కర్మెలులో నాబాలు ఉన్నాడని తెలిసికొని తన పనివారికి భోజనం పంపమని దావీదు వర్తమానం పంపినపుడు నాబాలు అవమానకరంగా మాట్లాడి వచ్చిన పనివారిని వట్టిచేతులతో పంపించి వేశాడు. నాబాలు మాటలకు దావీదు కోపించి తెల్ల వారేలోగా నాబాలు కుటుంబములోగాని పనివారిలోగాని ఒక్క మగవాడైనా లేకుండా అందరిని వధించెదనని నాలుగు వందలు మందితో కర్మెలునకు బయలుదేరాడు.

ఈ విషయం నాబాలు పనివాడు నేరుగా అబీగయీలుకు చెప్పాడు. అమ్మా మన యజమానుడు దైవసేవకుడైన దావీదు మహారాజును అవమానకరముగా మాట్లాడిన సంగతి విని మన యజమానునికి ఆయన ఇంటి వారికిని కీడుచేయ నిశ్చయించు కొని బయలుదేరియున్నాడు. కనుక నీవు చేయవలసిన దానిని బహు జాగ్రత్తగా ఆలోచించుము అని ఒక పశువుల కాపరి. తన యజమానురాలితో మాట్లాడగలిగాడంటే ఆ పని వాడు అబీగయీలు స్వభావమెరిగిన వాడై ఉండాలి. ఒక రాజు తన యజమానికి అపకారం చేయనున్నాడని ఎరిగిన దాసుడు యజమానితో చెప్పాలిగాని ఇంటి యజమాను రాలితో చెప్పాడంటే ఆమె సుబుద్ధి గలదని ఎరిగాడన్నామాట. రాబోవు ఆపద గుర్తెరిగి జ్ఞానంగా ప్రవర్తించి ఆపద నుండి రక్షించగల తెలివితేటలు ఆమెకున్నాయని తెలిసికోగలిగాడు. గనుక అందుకే పరుగున వచ్చి అబీగయీలుకు చెప్పాడు. ప్రతి నిత్యం మన చుట్టు ఉండే ప్రజలు మనలను గమనిస్తునే వుంటారు. మనం మన క్రియల ద్వారా ప్రభువునే చూపించాలి. మన నడక చూపు మాట్లాడే తీరు ప్రవర్తన ప్రతి విషయంలోకూడ మనం ఏమైయున్నమో తెలిసికోగలరు. కనుక సుబుద్ధిగల స్త్రీవలె ప్రతి నిత్యం ప్రవర్తించాలి. ఇక్కడ అబీగయీలు మూఢుడైన తన భర్తకు లేనిపోనివి కల్పించి చెప్పి యుద్ధమునకు ప్రేరేపించలేదు. ఉగ్రుడైవస్తున్న దైవసేవకుడైన దావీదును సమాధానపర్చవలెనని దావీదుకు అతని పనివారికి కావలసివన్ని సిద్ధము చేసికొని దావీదునకు ఎదురేగి ఆయనకు సాష్టాంగ నమస్కారము చేసి అతని పాదములు పట్టుకొని తన భర్త చేసిన పాపము తనదిగా ఎంచుకొని రక్షింపమని కోరినది.

ఒక ధనవంతుని భార్యననిగాని అందగత్తెనని గర్వించక ఎంతో అణుకువగా తన్ను తాను తగ్గించుకొని దావీదు పాదములు పట్టుకొని నీ దాసురాలినైన నన్ను జ్ఞాపకం చేసు కొమ్మని బ్రతిమాలింది. తన భర్తకు రాజుకు మధ్య సమాధానం కోరింది. ఆ తర్వాత దావీదు మహారాజుకు భార్య అయ్యే యోగ్యత సంపాదించుకొన్నది. అట్టి సుబుద్ధిని ధైర్యమును జ్ఞానమును దేవుని పాదాలు ఆశ్రయించే సుబుద్ధి సుగుణములు ప్రభువు మనకు దయచేయును గాక.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

కృపాదానంగారి వీధి, క్లొపేట, 6వ లైను, ఒంగోలు

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

## మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు
రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి, కరస్పాండెంట్
సెల్ : 9676340371, 9704255416

# యెహోవా దక్షిణ హస్తము సాహస కార్యములు చేయును



**శ్రీమతి మాధురి మరియన్**

మనము చేయలేని కార్యములు దేవుని సన్నిధిలో పెట్టి ప్రార్ధనా పూర్వకంగా మనం అడిగినట్లయితే దేవుడు గొప్ప కార్యములు మన జీవితంలో చేసి చూపిస్తాడు.

మార్చి 6వ తేదీన, మార్చి 16వ తేదీన మా కుటుంబంలో దేవుడు అద్భుత కార్యములు చేశాడు. ఒకే నెలలో రెండు అద్భుత కార్యములు జరిగాయి. కొంత కాలంగా నా బిడ్డల జీవితం గురించి, వారి భవిష్యత్తు గురించి మేము ప్రార్ధిస్తూ వున్నాము. ఆయన చేతిలో బిడ్డలను పెట్టాము. ప్రభువా వారి జీవితంలో నీ చిత్తం జరిగించు నాయనా అని ప్రార్ధించాము. చక్కని చదువులు చదువుకొని బిడ్డలు ఇద్దరు మా పరిచర్యలో సహాయపడుతూ మాకు ఎంతో తోడుగా వుంటున్నారు. మేము వారు ఉద్యోగాలలో స్థిరపడతారు, అలాగే సేవలో సహాయ పడతారు అని ఆశిస్తూ ప్రార్ధించేవారము.

కాని దేవుని వాగ్దానం వారిపట్ల ఎలా వుందంటే కీర్తన. 113:8,9లో వున్న ప్రకారం 'నేల నుండి దరిద్రులను పైకి లేవనెత్తెదను పెంటకుప్పల మీద నుండి దీనులను పైకెత్తెదను తన ప్రజల ప్రధానులతో వారిని కూర్చుండ బెట్టెదను' అని దేవుడు 26 సం॥ల క్రితం వాగ్దానం బిడ్డల పట్ల వున్నది. కుమారుల సంతోషంగల తల్లిగా చేయుదును అని చెప్పబడిన వాగ్దానం ఇప్పుడు మేము మా కళ్ళారా చూశాము. ఆ వాగ్దానం నెరవేర్పు జరగటం జరిగింది.

నా పెద్ద కుమారుడు జాషువా నికోల్స్ మార్చి 6వ తేది అమెరికాకి వెళ్ళాడు. అద్భుత రీతిగా దేవుడు నా పెద్ద కుమారునికి అమెరికాలో యూత్ విత్ ఏ మిషన్ (YWAM) యవనస్తుల మధ్య సేవ చేసే ట్రైనింగ్‌కి వెళ్ళడానికి మార్గం సరాళం చేశాడు. ఇది అద్భుతం, మేము అస్సలు ఊహించ లేదు. మనం తలంచని, ఊహించని కార్యాలు ప్రభువు మన కొరకు చేసి చూపిస్తాడు. దేశం యొక్క ఉన్నత స్థలములపై నిన్నెక్కించెదను అనే వాగ్దానం నెరవేరింది. ఇపుడు అమెరికాలో చికాగో రాష్ట్రంలోని కెంచుకీ లూయిస్ వ్యాలీ అనే ప్రాంతంలో ట్రైనింగ్ పొందుతూ దేవుని వాక్యం ప్రకటిస్తూ వున్నాడు. మరికొద్ది రోజులలో అమెరికాలోని బొలివియా అనే పేద ప్రాంతానికి వెళ్ళి సువార్తను ప్రకటించి రోగుల కొరకు ప్రార్ధించి దేవుని ప్రేమను పంచటానికి వెళుతున్నాడు. ఇది ఎంత గొప్ప భాగ్యం. ఇక్కడ మన ప్రాంతంలో మన వారి మధ్య సేవ చేయడం వేరు అమెరికాలో చలిప్రాంతంలో మన భోజనం కాని భోజనం తింటూ మన భాష, సంస్కృతి కాని వారికి వాక్యం చెప్పటం చాలా కష్టం అయినప్పటికి పరిశుద్ధాత్మ సహాయంతో దేవుని సేవలో ముందుకు సాగిపోతున్న మా పెద్దబాబు గురించి ప్రార్ధించండి. దేవుని బాహుబలము చాలా గొప్పది.

ఇక మార్చి 16న మా చిన్న కుమారుడు మార్టిన్‌లూథర్ కూడా అమెరికా వీసాకు వెళ్ళడం జరిగింది. ఎంతో సులభంగా ఇంటర్వ్యూ జరిగింది. బైబిల్ ట్రైనింగ్ చేయుటకు దేవుడు అద్భుతరీతిలో వీసా దయచేశాడు. హల్లెలూయా. ఒకరికి వచ్చి మరొకరికి రాకపోయినట్లయితే ఇంట్లో మాకు చాలా దుఃఖంగా వుండేదేమో కాని ఆయన ప్రేమ ఎంత గొప్పది. మనకంటే ఆయన ఎంతో మిన్నగా మన గురించి ఆలోచిస్తాడు. ఒకేసారి ఇద్దరికి వీసా రావడం మా కుటుంబంలో చెప్పశక్యముకాని ఆనందాన్ని దేవుడు మాకు ఇచ్చాడు.

ఆయన దక్షణహస్తం సాహస కార్యములు చేయును. ఇది మా వలన మా జ్ఞానం వలన, డబ్బు వలన కలిగినది కాదు. కేవలం దేవుని కృప వలన కలిగిన కార్యము బిడ్డలకు పేర్లు పెట్టేటప్పుడు పెద్దబాబుకి జాషువా దేవుని సైన్యానికి నాయకుడుగా వుండాలని ఆ పేరు ఇచ్చాడు. రెండవ

**...మిగతా 21వ పేజీలో**

# సాక్ష్యము

అది క్రీ.శ.19వ శతాబ్దపు చివరి భాగం. అప్పటిలో చెన్నై రాష్ట్రానికి చెందిన కడప జిల్లా, పులివెందుల తాలూకా, బలపనూరు గ్రామంలో సామాన్యరైతు యెదుగూరు పుల్లారెడ్డి గారు, ఆయన సతీమణి అచ్చమ్మగారు జీవించేవారు. వీరి యిల్లు ఒక సందులో ఉన్నందున వీరికి సందింటివారని పేరు వచ్చినది. (యెదూగూరు సందింటివారు). దీని వలన వీరు వై.యస్.కుటుంబికులని ప్రసిద్ధి వచ్చినది. పుల్లారెడ్డి దంపతు లకు ఒకే కుమార్తె మంగమ్మగారు, ఒకే కుమారుడు వెంకటరెడ్డి గారు, ఈ వెంకటరెడ్డిగారు సనాతన హిందూమత భక్తిగలవారై, తానే భజనలు నేర్పించు శక్తిగలవారై, దీక్షా స్నానమాచరించి, రుద్రాక్షలు ధరించువారైనను ఆత్మశాంతిని, లోకరక్షకుడగు యేసుక్రీస్తులో కనుగొన్నారు, మాదిరిగా జీవించారు. కొన్ని శ్రమలు వచ్చినను ప్రభువు వీరిని, వీరి సంతానాన్ని బహుగా దీవించారు, హెచ్చించారు. ఈ వై.యస్.వెంకటరెడ్డి గారి జీవితచరిత్ర ఎంతైన తెలిసికొనదగినది. వీరిది సవాలు సాక్ష్యం! వెంకటరెడ్డి గారు క్రీ.శ. 1885లో పుల్లారెడ్డి దంపతులకు బలపనూరు సమీపములోని కోరగుంట్ల పల్లెలో జన్మించారు. వీరు బలపనూరులో పెరిగి, తమ పిల్లల హైస్కూలు చదువు కొరకు పులివెందుల వచ్చి, అక్కడ స్థిరపడి నారు వెంకటరెడ్డి గారు బాల్యంలో భట్రాజాల వద్ద విద్యనభ్యసిం చారు. భారత, భాగవత సత్–గ్రంథాలు, గణిత ప్రబోధం నేర్చుకొని తోడి విద్యార్థులకన్న ఉన్నతంగా ఉండేవారు. 1896లో నాల్గవ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రథమునిగా ఉత్తీర్ణులు కాగా మహా భారతం, రంగనాథ రామాయణం వీరికి బహూకరించారు. ఆనాటి రాయచోటి హెడ్‌మాస్టర్‌గారు వెంకటరెడ్డిగారిని ఇంగ్లీషు విద్యాభ్యాసంచేయమని, గవర్నమెంటు స్కాలర్‌షిప్పు ఇప్పించెదమని ప్రోత్సహించారు. కాని వీరి తల్లిదండ్రులు ఒకే కుమారుని విద్యకోసం పరస్థలము నకు పంపసుముఖత చూపలేదు. “నాయనా, నీవు తెలుగు నేర్చుకుంటే మన సేద్యపు పని చాలు” అన్నారు. అందువల్ల వీరు విద్యలో ఎక్కువ కొన సాగలేదు. వెంకటరెడ్డిగారు తన కుల వృత్తియగు వ్యవసాయ మందుశ్రద్ధాసక్తి గలిగి తల్లిదండ్రులను తృప్తిపరచేవారు. ఈయనకు బాల్యం నుండి మతాసక్తి మెండు. వీరి మేనమామ చిన్న కొండయ్యగారు తెలుగు పండితులు, వీరు వెంకటరెడ్డి గారికి భారతం, భాగవతం, రామాయణం, నీతివాక్యాలు, శ్లోకాలు నేర్పించారు. వెంకటరెడ్డిగారు దైవభక్తిగలవారై హరికథలయందు ఉత్సాహం చూపించేవారు. బోణాల లక్ష్మమ్మ అను కన్యామణితో వెంకటరెడ్డిగారికి వివాహం జరిగింది. కొంతకాలం సంతానం లేదు. “అపుత్రస్య గతిర్నాస్థి” అను వేదసూక్తిని ఎరిగిన వేదాంత పరిబోధకులగు వెంకటరెడ్డి గారు సంతానం కోసం రాజుపాలెం మంగమ్మగారిని పెండ్లి చేసుకున్నారు. మంగమ్మగారికి పెద్దకొండారెడ్డిగారు జ్యేష్ఠ పుత్రుడు. తరువాత లక్ష్మమ్మగార్కి చిన్నకొండారెడ్డిగారు జన్మిం చారు. లక్ష్మమ్మగారు పరమవదించగా మంగమ్మగారు పిల్లలను పెంచారు. పిల్లల హైస్కూల్ చదువు కొరకు వెంకటరెడ్డి దంపతులు పులివెందులకు వచ్చి, భూమిని కొని, అక్కడ స్థిరపడినారు. వెంకటరెడ్డి అత్తగారి ఊరిలో కవితాసక్తి, హిందూ మతాసక్తిగల కృష్ణమ రాజు అను భట్రాజు హిందూమత విషయాలు వీరికి బోధిం చారు. అందువల్ల స్వయంగా భజనకూటాలు జరిపించే యోగ్యత వీరికి వచ్చినది. వెంకటరెడ్డి గారు మనశ్శాంతి కొరకు పురా ణాలు పఠించేవారు, గురువుల నాశ్రయించేవారు, పుణ్యక్షేత్రాలు దర్శించేవారు, బీదలనాద రించి దానధర్మాలు చేసే వారు, దీక్షాస్నానం పొంది మెడలో రుద్రాక్షలు, నొసట విభూది ధరించి ‘నమఃశివాయ” మంత్రం జపించేవారు, పంచాక్షరి జపించుట వలన కష్టములు, కాయి లాలు పోయి మేలు కలుగు నని నమ్మేవారు. అనుదినం దైవారాధన, భజనలు జరిపేవారు. వెంకటేశ్వరుని కొలిచి ఆ మక్కువతో తన పిల్లలు ఐదుగురిని ‘వెంకట’ అను పేరు కలు పుతూ నా మకరణం చేశారు. అయినా ఆయన హృదయ మందు మార్పురాలేదు.

బలపనూరు పచ్చని పైరుపంటలకు నిలయమైనట్లు వెచ్చని రాజకీయాలకు నిలయమైనది.గ్రామ రైతులు త్రాగు బోతులై బీదలను బాధపెట్టి దౌర్జన్యం చేసేవారు. వెంకటరెడ్డి గారు ఒకరిని దెబ్బకొట్టినవాడు కాదు, దెబ్బతిన్నవాడు కాదు. కాని గ్రామంలో దౌర్జన్యాలను అరికట్టాలని ఆయన పార్టీకి నాయకత్వం వహించారు. దీనితో దౌర్జన్యకారులు ఆయనను అంతం చేయాలని ప్రయత్నించి విఫలమయ్యారు. అట్టి సమ యంలో వెంకటరెడ్డిగారు పలుమారులు న్యాయస్థానానికి

వెళ్ళారు. ఎన్నో గడ్డు పరిస్థితులను ఎదుర్కొని అనాథలకు ఆపద్బాంధవునిగా సహాయం చేశారు. ఒకవైపు మతాసక్తితోను, మరొకవైపు పార్టీ నాయకునిగా పేరు గడించారు. విరోధులు ఎక్కువైనందున ఏ విపత్తు కలుగునోనని వీరి తల్లి, అక్క రాత్రులు వంతుల ప్రకారం మేల్కొని కాపాడవలసి వచ్చింది. ఆయనను ఖూనీ చేయాలని ప్రయత్నించిన వారిలో ఒకరిని స్నేహితులు పిస్తోలుతో కాల్చగా వెంకటరెడ్డిగారు న్యాయస్థానం తిరగ వలసి వచ్చింది. పిదప ఆ గ్రామంలో మరొక హత్యలో పట్టు బడినవారు ఉరిశిక్ష అనుభవించారు. ఆ దినాలలో ఎదుటి పార్టీని బలపరచిన ఒక ఇన్‌స్పెక్టర్‌పై కల్పనా కేసుపెట్టి, మేజిస్ట్రేటు కోర్టులో ఆయనపై వెంకటరెడ్డిగారు సాక్షిగా ఉన్నారు. ఆ సబ్‌ఇన్‌స్పెక్టరుగారు బయటకు వచ్చి "ఏమయ్యా, మెడలో రుద్రాక్షలు ధరించావు, విభూది ధారణ చేసినావు కోర్టులో నా మీద అన్ని అబద్ధములు చెబితివే" అని ప్రశ్నించాడు. ఇది వెంకటరెడ్డిగారికి కలవరము కల్గించినది. తన గురువులు కూడ తనవలె అంతో యింతో పాపమునకు ఒడిగట్టినవారని గ్రహించారు. నిజదేవుని ఎలా కనుగొనాలి? పాపబంధము నుండి విముక్తి ఏలాగు కల్గుతుంది? అని తలపోశారు రెడ్డి గారు. బలపనూరులో బడిపంతులుగా పనిచేసిన ఉప్పలపాడు ఐజయ్య గారు వెంకటరెడ్డిగారికి క్రొత్త నిబంధన ఇచ్చి 'దయ చేసి దీనిని బాగుగా చదవండి. మీ కిష్టములేకున్న వాపసు ఇవ్వండి" అన్నారు.

క్రైస్తవమతం పరాయి మతమని, మాల, మాదిగలకే చెల్లునని, వారి సాహిత్యం చవిసారం లేనిదని అప్పటిలో రెడ్డిగారి అభిప్రాయం. దానిలోని తప్పులను కనుగోవాలను ధోరణితో క్రొత్త నిబంధన తెరువగా యోహాను 10:11లో "నేను మంచి గొఱ్ఱెల కాపరిని" అని కనబడినది. దానితో "వెఱ్ఱి వారగు గొల్లవారితో సమానుడగు యేసుక్రీస్తుతో నాకేమి పని" అని క్రొత్త నిబంధనను ఆయన ప్రక్కన పెట్టారు. అంతలో ఆయుర్వేద వైద్యులు మదూరు వాస్తవ్యులు నంబి నరసయ్యగారి స్నేహంతో సువార్త పరిచయం జరిగినది. అప్పటిలో క్రైస్తవులు మాంసాహారులని, పునర్జన్మ లేదందురని ఆయనకు కష్టంగా ఉండేది, కాని మంగమ్మగారు నిండు చూలాలిగ, రక్తహీనతతో ఉండగ యేసుప్రభువు దర్శనమై, సుఖమైన కాన్పు కలుగునన్నారు. తదుపరి ఆదివారమే సుఖమైన కాన్పు కలిగి కుమారునికని దేవరాజారెడ్డి పేరు పెట్టారు. వీరికి విశ్వాసం ఎక్కువైనది. వైద్యులు నరసయ్యగారు బోధించే విషయాలతో వెంకటరెడ్డి గారిలో కలవరం కలిగింది. ఒకవైపు "నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమింపుము" (మత్త22:39), అని విని తన పంచాక్షరి జనమంత్రము నిష్ప్రయోజన మేమోనని నిరాశపడినాడు ఈ సంశయావస్థలో మరొకటి జరిగింది. తనకు దీక్షాస్నానమిచ్చిన గురువు లింగమూర్తి తన తమ్మునితో విరోధం చూపగా వెంకటరెడ్డిగారికి గందరగోళమేర్పడినది. క్రీస్తు "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుమని చెప్పియుండగా తన తమ్ముని ప్రేమింపలేని ఈ గురువు తానేమి కడతేరగలడు? మిగతా వారినేమి కడతేర్చగలడని నిరాశ కలిగింది. అదే సమయంలో పులివెందుల హెడ్‌మాస్టర్‌గా రగుమన్నేరు శ్రీరాములుగారు అన్ని మతాలలోని లోపాలు గ్రహించి క్రీస్తు నంగీకరించినవారు గనుక పునర్జన్మను గూర్చి, మాంసభక్షణను గూర్చి వెంకటరెడ్డిగారి సంశయాలు తీర్చి నెమ్మది కలిగించారు. ఇట్లు ఐజయ్యగారు, డా॥ నర్సయ్యగారు, శ్రీరాములుగారు, రెవ. భద్రప్పగారు, రెవ. జాన్‌పాపయ్యగారు, తిమోతిగారు మొదలగు భక్తుల పరిచయం, క్రొత్త నిబంధన వచనాల మూలంగా క్రీస్తు లోకరక్షకుడని ఆయన కార్చిన రక్తం వలన పాపికి రక్షణ కలదని రూఢియైనది. ఒక రాత్రి తన యింటి వారిని పిలిచి "గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి దారి చూపలేడు. పాము కాటుతో విషమెక్కినవాడు తేలు కుట్టినవాని బాధ నివారింప లేడు. అట్లే అనేక పాపములోనర్చిన హిందూ గురువులుగాని, వారు చెప్పు దైవములుగాని మనలను రక్షింపలేరు. పాపి పశ్చాత్తాపపడి లోకమును మోసికొని పోవుచు సిలువలో బలియైన క్రీస్తు రక్తం వలన రక్షణ పొందగలడని నేర్పించారు. వెంకటరెడ్డిగారు క్రీస్తునంగీకరించి, క్రీస్తును గూర్చి బోధింపగా కుటుంబికులు "ఇదేమి? మాలమతము బోధిస్తున్నా" వన్నారు. స్నేహితులు "వెంకటరెడ్డిగారికి పిచ్చి పట్టలేదుకదా?" అన్నారు. మరికొందరు "నీకెందుకు, మాలమాదిగల మతము? రేపు నీబిడ్డలను తక్కువ వారికి ఇయ్యవలసి వచ్చును. కులహీనులు నీ యింటికి వచ్చి పెత్తనము చేయుదురు. నీకెందుకు క్రైస్తవ మతము? నీ కులము. నీ బంధుత్వము. నీ హోదాను చూడమ"ని బోధించారు. వెంకటరెడ్డిగారు కలవరపడక "నన్ను ప్రేమించి, నా కొరకు ప్రాణమిచ్చిన క్రీస్తు కొరకు వీటిని సంతోషంగా భరిస్తాన"నన్నారు.

"నమ్మి, బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" అని ప్రభువు పరిష్కారముగా చెప్పినందున నమ్మినందుకు గుర్తుగా ప్రభువు ఆజ్ఞ ప్రకారం బాప్తిస్మం పొందాలని వెంకటరెడ్డిగారు

సిద్ధమయ్యారు. బాప్తిస్మం పొందితే బంధువులు, స్నేహితులు వలన తొందరలు కలుగునని, మనము ప్రార్థన చేసికొన్న చాలునని కుటుంబీకులు తలంచారు. కాని తప్పక బాప్తిస్మం పొందాలని వెంకటరెడ్డిగారు 1925లో ఒక రోజు రెవ. భద్రప్ప గారిని, నరసయ్యగారిని, శ్రీరాములుగారిని, వేమనారాయణ రెడ్డి గారిని, గంగిరెడ్డిగారిని పిలిపించారు. ఆ రోజు ఇంటిలో బంధువులవల్ల గొప్ప గందరగోళం జరిగినది. "మీకు మాకు ఇక్కడికి సరి, ఈ దినమే ఆఖరుదినం. మీ యింటికి మేము బొత్తిగ రాము. మా యింటికి మిమ్మును బొత్తిగ రానియ్యము. మీ పిల్లలకు పెండ్లి కావలసియున్నది. మిమ్మును బావికి రానియ్యము",అని బహు నిష్ఠూరంగా మాట్లాడారు. 'ఎన్ని కష్టాలు వచ్చినా పరవాలేదు. నమ్మిన ప్రభువునే వెంబడిస్తాం. యేసుప్రభువు నిజమైన దేవుడని" వీరు బదులు చెప్పారు. కొందరు 'బాప్తిస్మం నిదానంగా తీసుకోవచ్చన్నారు. వీరి తల్లి, అక్క కూడా అందరి సమ్మతితో నిదానంగా బాప్తిస్మం పొంద వచ్చన్నారు. గాని వెంకటరెడ్డిగారు వెనుదీయలేదు. "ఒక వేళ ఈ రాత్రికి దేవుడు పిలిచిన, నేనేమి చేయగలను. ఆక్షేపణ చేయవద్దు. నేను మాత్రం ఈ ప్రేరణను మానుకోను" అన్నారు. నా కొఱకు ప్రాణమిచ్చిన క్రీస్తు కొరకు ఎన్ని శ్రమలైనా భరిస్తానన్నారు. అంతటితో ఆయన అమ్మ, అక్క బార్య వచ్చి, "కష్టంరాని, సుఖంరానీ, నీతోనే అని చేతులు కలిపారు. ఆ రోజు యింటిలోని ఆడువారు ఒకిరినొకరు పట్టుకొని ఏడ్చుచు "మనము ఒకరినొకరు చూచుకొనుటకు ఇదే ఆఖరుదినమ"ని ప్రలాపించారు. వెంకటరెడ్డిగారు మాత్రం బంధుమిత్రుల దూషణలు దీవెనలుగా భావించి కుటుంబ సభ్యులతో పది మంది భద్రప్ప గురువుల వారితో బాప్తిస్మం పుచ్చుకున్నారు. క్రైస్తవమతం నుండి విడిపించి, హిందూమతంలో చేర్పించా లని గ్రామస్థులు ప్రయత్నించారు. బలపనూరు గ్రామానికి ఆశ్వర్థనారాయణరెడ్డిగారు లౌకిక వ్యవహారములందు ఆరి తేరిన పెద్ద, తండ్రి సమానుడు, సమయోచిత సహాయకుడు, బహుప్రయోజనకారి, ధైర్యశాలి వరుసకు వెంకటరెడ్డి గారి పినతండ్రి. గ్రామస్థులు నారాయణరెడ్డిగారి దగ్గరకు పోయి "వెంకటరెడ్డిగారిని పిలిపించి క్రైస్తవ మతము మానుకొనునో లేక వెలివేయవలెనో అడుగవలసిన"దని అన్నారు."ఇంత మందికి విరుద్ధమైన పని వద్దు. దీనిని మానుకోనిచో తొంద రలువచ్చు"నని నారాయణరెడ్డిగారు నచ్చ చెప్పచూశారు. కాని "నా కొరకు ప్రాణమిచ్చిన క్రీస్తును విడిచి నేనుండజాలనని వెంకటరెడ్డిగారు వినయంగా జవాబిచ్చారు. వెలివేయాలన్న గ్రామస్థులతో నారాయణరెడ్డిగారు ఈ విధంగా చెప్పారు. " వెంకటరెడ్డిగారిని దేనిని బట్టి వెలివేయవలెను? లోకము పలు విధములుగనున్నది. ఒకడు విష్ణువు దేవుడనును, మరొకడు ఈశ్వరుడు దేవుడనును, వేరొకడు ఆంజనేయులు దేవుడనును, ఇంకొకడు పీర్లకు మ్రొక్కగా కలిగిన కుమారునికి ఫకీరారెడ్డి అని పేరు పెట్టి పీర్లను దేవుడని భావించును. ఒకడు పాము నాగదేవత అని పుట్టలో పాలుబోసి మ్రొక్కుచున్నాడు. మరొకడు బసవేశ్వరుడు దేవుడని రాతితో చేసిన ఎద్దును పూజిస్తున్నాడు. వీరిలో ఎవరిని మనం వెలివేయలేదు గదా! కొందరు కల్లు, సారాయి త్రాగుచున్నారు. ఒకడు మరొక స్త్రీతో వ్యభిచరిస్తు న్నాడు. మరొకడు అబద్ధములు, మోసములుచేసి జీవిస్తున్నాడు. దొంగవృత్తితో జీవించే అనేకులు మన కులంలో ఉన్నారు. వారిలో ఎవరిని వెలివేయలేదు. వెంకటరెడ్డిగారు ఏ దుర్మార్గం చేయకుండ, తాను నమ్మిన దేవుని ప్రార్థించుకొందునని చెప్పుచున్నాడు. గనుక ఏ దోషమునుబట్టి ఆయనను వెలివేయ వలెను? పెద్దవారైన మీరు ఎందుకు ఇంతపనికిరాని యోచన చేయుచున్నారని చెప్పి వారిని విఫలులుగా చేసెను. ఆ మూక నారాయణరెడ్డిగారితో "నీవిట్లు మాటలాడుటబట్టి గదా వెంకటరెడ్డి తనపట్టు గెలిపించుకొన చూస్తున్నాడు. నీకిష్టమైతే మీ యింట్లోకి చేర్చుకొనుము. మేము మాత్రము వెంకటరెడ్డిని మా ఇండ్లకు, మా బావికి రానివ్వ'మని అన్నారు.

వెంకటరెడ్డిగారు క్రైస్తవుడు కాగా గ్రామంలో గుసగుసలు బయలుదేరినవి. చాకలిని, మంగలిని ఇంటికి రానివ్వలేదు. బావికి నీళ్ళకు రానివ్వలేదు. బంధువులు, స్నేహితులు వీరి యింటకి వచ్చుట మానిరి. ఉత్సవములకు ఆహ్వానించుట మానిరి. కాని వెంకటరెడ్డిగారు దిగులుపడలేదు. తాను నమ్మిన దేవుడు ప్రతి కష్టము నుండి కాపాడగలడని నమ్మి ప్రార్థించే వారు. "లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి నేను లోకమును జయించియున్నాను" అను వాక్యము ఆయనకు నెమ్మది ఇచ్చినది. కాలము గడిచిన కొలది పరిస్థితులు మెరుగైనవి, అభ్యంతరాలు తొలగినవి. గ్రామంలో కక్షలు నశించినవి, ఖూనీకీ మాటయే లేదు. వెంకటరెడ్డిగారు క్రైస్తవులైనప్పటి నుండి గ్రామానికి శాంతి, అభివృద్ధిచేకూరినవని జిల్లా వెటర్నరీ ఆఫీసర్ జాకబ్‌గారు 1946లో ప్రశంసించారు. వెంకటరెడ్డిగారి సేవా ఫలితంగా పలువురు మారిపోయారు. వారిలో నరిసిరెడ్డిగారు, రామిరెడ్డిగారు, గుర్రమ్మగారు

ముఖ్యులు. రెడ్డిగారి మార్పుతో శత్రువులు మిత్రులయ్యారు. కూలీలు కుటుంబీకులవలె చనువుగా ఉండేవారు. గతంలో అంటరానివారు వంటగదిలోకి కూడ వచ్చేవారు. రెడ్డిగారు వ్యవసాయం చేసేవారు. సర్కారు కాంట్రాక్టు పనులు నమ్మ కంగా చేయించేవారు. కాంట్రాక్టు, వడ్రంగి, బేల్దారు, పెయిం టింగ్ మొదలగు పనులలో తర్ఫీదు ఇచ్చేవారు. బలపనూరు గ్రామానికి ఒక నర్సును ఆహ్వానించి గర్భిణీ స్త్రీలకు చిన్న జబ్బులకు వైద్యసేవ ఏర్పాటు చేశారు. విద్యా సౌకర్యములు కూడ కలిగించారు. పెద్ద కుమారులిద్దరికి రైతు కుటుంబాలలో క్రైస్తవులకిచ్చి పెండ్లిచేశారు. మార్పుకు ముందు ప్రముఖునిగా ఉండగోరిన వెంకటరెడ్డిగారు సేవకునివలె దీనులైవారు. న్యాయమైన రాబడితో తృప్తులైనారు. ఇంటి ఖర్చులకు, పిల్ల చదువులకు రాబడి చాలనందున ఇంటి పనులను మంగమ్మ గారికి, చిన్నకొండారెడ్డిగారి కప్పగించి వీరు 1934లో పెద్ద కొండారెడ్డిగారితో కలసి మైసూర్ రాష్ట్రంలో జోగ్‌ఫాల్స్‌కు వెళ్లి నాలుగు సంవత్సరాలు కాంట్రాక్టు పనులు చేశారు. అక్కడ ఉబ్బసం వచ్చినందున ఈయన పులివెందులకు చేరుకున్నారు. కుమారుడు మాత్రం అక్కడే నిలిచిపోయారు.

మంగమ్మగారు బలపనూరులోని 'చెన్ని' అను పేరుగల గ్రుడ్డివృద్ధురాలు అన్నము కొరకు ఊరంతా తిరుగులాడుట చూడలేక ఆమె చనిపోవు వరకు పోషించారు. వస్త్రములిచ్చారు. ఆమె అంత్యక్రియలు జరిపించారు. వెంకటరెడ్డిగారికి మత్తయి 5:23,24 ప్రకారం క్షమాపణ, సమాధానం చాలా ప్రియమైనవి. "మొదట నీ సహోదరునితో సమాధానపడి తరువాత నీ అర్పణ చెల్లించుము". దీనిని గుర్తించిన వెంకటరెడ్డిగారు ప్రతిదినము పరీక్షించుకొని, తన రహస్య ప్రార్థనలో కన్నీరు కార్చి మంచి మనస్సాక్షితో పడకకు వెళ్ళేవారు. ప్రతిదినం పిల్లలతో కలిసి కుటుంబ ప్రార్థన జరిపేవారు. కీర్తనలు మనస్ఫూర్తితో పాడేవారు. లేఖనాలు చదివేవారు. ఎన్ని పనులున్న యింటి వారందరూ ఆదివారం ఆరాధనకు పోవలసినదే (కూలీలు కూడ). ప్రతిపని ప్రార్థనతో ప్రారంభించేవారు. రాత్రులందు కూలీల పిల్లలకు విద్యనేర్పేవారు. అట్టి పిల్లలు పలువురు ఉద్యోగులయ్యారు.

ప్రభువునందు విశ్వసించిన వెంకటరెడ్డిగారిని ప్రభువు ఎంత దీవించెనో గమనించండి. వీరి సంతానం దేవుని దీవెనతో నెమ్మదిగా వృద్ధిచెందినది. ప్రభువు వీరిని హెచ్చించాడు. వెంకటరెడ్డిగారి విశ్వాసాన్ని మన్నించాడు. సంశయింపక ప్రభువునందు విశ్వసించండి. కృప మనకు తోడైయుండుగాక!

**19వ పేజీ తరువాయి....**

బలముతో లేచెను. అప్పుడు దెలీలా ఎందుకు నాతో అబద్ధం చెప్పి నన్ను ఎగతాళి చేసావు? నిన్ను దేనితో బంధించవచ్చో నాకు చెప్పమని అడిగింది అందుకు సమ్సోను తన ఏడు జడలను అల్లికలు అల్లితే తన బలము పోతుందని చెప్తాడు. దెలీలా సమ్సోను జడను మేకుతో దిగగొట్టి ఏడు అల్లికలు అల్లి సమ్సోను ఫిలిష్తీయులు వస్తున్నారని అరవగానే సమ్సోను ఆ మేకును ఊడదీసుకొని లేచెను. అప్పుడు దెలీలా సమ్సోనుతో నన్ను ప్రేమిస్తున్నావని ఎందుకు నాతో అబద్ధం చెప్పావు నిజంగా నువ్వు నన్ను ప్రేమిస్తే నీ బలము ఎక్కడ ఉందో నాకు చెప్పు అంది. సమ్సోను దెలీలాతో విసిగిపోయి నా తలపై ఇంతవరకు మంగళకత్తి పడలేదు, నాకు క్షౌరము చేయిస్తే నా బలము పోతుంది అని తన బలము యొక్క రహస్యాన్ని దెలీలాతో చెప్తాడు. సమ్సోను తనతో నిజం చెప్పాడని దెలీలాకు అర్థమై ఫిలిష్తీయులను పిలిపించి వీరిని పొంచి ఉండమని చెప్పి సమ్సోనును తన తొడ మీద నిద్ర పుచ్చి మంగళి వానిని పిలిపించి సమ్సోను ఏడు జడలను క్షౌరము చేయించి సమ్సోను ఫిలిష్తీయులు నీ మీద పడుతు న్నారని అరచింది. సమ్సోను ఎప్పటిలా బలంతో లేవడానికి ప్రయత్నిస్తాడు కానీ తనలో నుండి బలము తొలిగిపోయిందని తెలుసుకుంటాడు. అప్పుడు ఫిలిష్తీయులు తమ శత్రువైన సమ్సోనును ఇత్తడిసంకెళ్ళతో బంధించి, అతని కళ్ళు ఊడ బెరికి బందీగృహములో తిరుగలి విసురుటకు ఉంచుతారు. ఫిలిష్తీయులు సమ్సోనును తమ చేతికి అప్పగించిన తమ దేవతయైన దాగోనుకు మహాబలి అర్పించడానికి ఏర్పాటు చేసుకొని ఉత్సవంలో సమ్సోనును ఎగతాళి చేసి, హీనపరచ డానికి సమ్సోనును తీసుకొని వచ్చారు. ఆ ఉత్సవం చూడడా నికి చాలా మంది వచ్చారు. గుడి పైకప్పు మీద దాదాపు 3000 మంది ఉన్నారు. అప్పుడు సమ్సోను దేవా యీసారి మాత్రం నన్ను బలపరచుము. నా రెండు కన్నుల నిమిత్తం, ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకొననిమ్ము అని యెహోవాకు ప్రార్థించి ఆ గుడికి ఆధారమైన రెండు స్థంభాలను బలంగా లాగగా ఆ గుడి పడిపోయి సమ్సోనుతో సహ ఆ గడిలోని వారందరు చనిపోయారు. సమ్సోను ఇశ్రాయేలీయులకు 20సం॥లు న్యాయాధిపతిగా ఉన్నాడు.



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

ఆగ్నెస్ తల్లి కూడ అలాగే చెప్పేది. 1924, మే 24న తేదిన తమ ప్రధమ మఠ వాగ్దానాలు చేయాలి. అది ప్రమాణ స్వీకారం చేయడము. ఒక్కసారి ఈ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆ జీవితానికి కట్టుబడి ఉండాలి. ఈ దశలో అటువంటి కఠోరమైన జీవితానికి భయపడేవాళ్ళు మఠం నుంచి ఇంటికి వెళ్ళిపోవచ్చు. నిర్భంధం ఏమీలేదు. అయితే ఆగ్నెస్‌కు అలాంటి జీవితమంటే భయములేదు కదా సంతోషదాయకం. మనసారా ఆశించిన జీవితం. వాగ్దానాలు చేసేటప్పుడు ఒక ముఖ్యమైన నిర్ణయమేమంటే వారికి ఇష్టమైన పేరు వారికి వారే నిర్ణయించుకోవాలి. మదర్ తెరీసా తన పేరును ఆ రోజుల్లో ఎంతో ప్రసిద్ధమైన సెంట్ తెరీస్సా ఆఫ్ ఆవీలా నుండి కాదుగాని చిన్నమొగ్గ అయిన సెంట్ తెరిసా ఆఫ్ లిసిఎక్స్ నుండి తీసుకుంది. ఆమె నిర్ణయంలోని నిరాడంబరము, తగ్గించుకొనే గుణము కనిపిస్తుంది. వారు మనసులో ముద్రవేసుకొనిన సెయింట్ పేరును వారు పెట్టుకోవచ్చు. ఆగ్నెస్‌ను బహుగా ఉత్తేజపరచిన లిసీయ నగరవాసి థెరిస్సాను (1873-97) సెయింట్‌గా 1925 పోప్ ప్రకటించారు. ఆమె 24 సంవత్సరాల వయస్సులోనే టి.బి. వ్యాధితో చనిపోయినది. 15 సంవత్సరాల వయసులో పోప్‌గారి అనుమతితో సిస్టర్‌గా చేరి, "ప్రేమ నా జీవితాశయం. అదే నా సేవకు పిలుపు. నేను చేసే ప్రతి పనిలోను ప్రేమ కనిపించాలి" అన్న సెయింట్ థెరిస్సా జీవిత చరిత్ర ఆగ్నెస్‌కు ఎంతో సంతోషాన్ని, నూతనోత్తేజాన్ని నింపాయి. అప్పటికే ఒకరు సెయింట్ థెరీస్సా పేరు పెట్టుకున్నందున ఆగ్నెస్ స్పానిష్ స్పెల్లింగ్‌తో వున్న 'తెరిసా' పేరు పెట్టుకుంది. బెటికా పేరును సిస్టర్ మేరీ మగ్దలేనెగా పెట్టుకుంది.

ఆగ్నెస్ అలియాస్ సిస్టర్ తెరీసా తన మొట్టమొదటి వాగ్దానముతో తన మఠ జీవితాన్ని ప్రారంభించింది. యెషయా 54:5 'నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తయై యున్నాడు'. ఆమె దేవునికి పెండ్లికియ్యబడినది. ఆయనకు సంపూర్తిగా, నిస్వార్థంగా సేవ చేయుటకు కేటాయించబడినది. ఆ నేపధ్యం లోనే ఆమె పేరును సిస్టర్ తెరీసాగా ఎంచుకుంది. రెండు సంవత్సరాల పాటు వీరికి శిక్షణ ఇవ్వబడింది. మొదటి సంవత్సరం బైబిలు చదవటానికి, దైవిక కార్యాల్ని నెరవేర్చుటకు అనేకమైన వాక్యాలు, కీర్తనలు, దేవునికి జీవితాలను అర్పించిన వారి ధీరగాధలు అన్నీ నేర్పిస్తారు. రెండవ సంవత్సరం సెయింట్ ఇగ్నీషియాస్ లయోలగారు ప్రబోధించిన ఆధ్యాత్మిక అభ్యాసాలు నాలుగు అంచెలుగా నేర్పబడుతుంది. ప్రతి ఒక్కరు తమ జీవిత పాపాన్ని పూర్తిగా ఒప్పుకొనుట. రెండవ దశలో ప్రతి ఒక్కరు వారి పూర్ణ హృదయముతో మనసుతో జీవిస్తు ప్రభువు ఈ లోకములో గొప్ప శక్తిమంతుడై పునరుత్థాన శక్తితో వున్నాడని విశ్వసించుట, మూడవదిగా ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రభువుతో జతపనివారిగా మార్చబడినారనే నిశ్చయత కలిగి వుండటం. చివరిగా క్రీస్తు ప్రభువుతో కలిసి చేసిన పనికి బహుమానాన్ని పొందుకోవడము తోటిపనివారి ప్రేమను చూరగొనడం. అంటే ప్రతి విషయములోనూ అన్నింటిలోను దేవుని కనుగొనుట. ఆత్మీయత ఆరాధనగా మారి ఆచరణలోకి రావాలి. ప్రార్థించుట, సేవచేయుట, ప్రతిపాదించుట, సఫలీకృతము చేయుట. ప్రతిరోజూ వారి విశ్వాసాన్ని పరీక్షించుకొనుట. సంవత్సరానికోసారి ఆత్మీయస్థితిలో స్థిర పడడానికి సంవత్సరాంత రిట్రీటుకి వెళ్ళేవారు.

సిస్టర్ తెరీసా స్కూలు పిల్లలకు పాఠాలు చెప్పడం మొదలుపెట్టింది. నర్సులకు సహాయకారిగా కూడ ఉండటం మొదలుపెట్టింది. ఆ రోజుల్లో బ్రిటీషు తెల్లదొరలు ఇండియా దేశస్థుల్ని ఎంత చిన్నచూపు చూసేవారో ఆమె అర్థం చేసుకుంది. ఒకసారి సిస్టర్ తెరీసా ఒక సంభాషణ విన్నది.

ఒక భారతీయుడు ఇంకొకనితో 'నీవు బ్రిటీషు రాజును ద్వేషిస్తావా లేక వడ్డీ వ్యాపారస్తుడిని ద్వేషిస్తావా?' అని అడిగినప్పుడు 'బ్రిటీష్ రాజునే' అని రక్కున చెప్పి ఎందుకో వివరణ కూడా ఇస్తూ 'వడ్డీ వ్యాపారస్తుడు తన డబ్బు తిరిగి వచ్చేంత వరకు నేను బ్రతికి వుండాలని కోరుకుంటాడు. కాని ఈ బ్రిటీష్‌రాజు నేను చచ్చినా బ్రతికినా పట్టించుకోడు' అని చెప్పాడు.

డార్జిలింగ్‌లోని ప్రశాంత వాతావరణంలో రెండేళ్ళు శిక్షణ పూర్తి చేసిన తరువాత 1931 మే నెల 24న సిస్టర్ తెరీసా తన పేదరికం, పరిశుద్ధత, విధేయత పట్ల ప్రథమ వాగ్దానాలు చేసింది పేదరికమనే వాగ్దానంలో నాకున్న సర్వస్వాన్ని వది లేస్తున్నానని మోకరించి చెప్పింది. అలాగే తన పరిశుద్ధత గురించి వాగ్దానం చేస్తూ, తన హృదయంలో దేవునికి తప్ప మరెవరికీ స్థానం లేదని వాగ్దానం చేసింది. ఎందుకంటే ఆమె శరీరం దేవునికి ఆలయమై ఉన్నది. ఆ శరీరంతో ఎల్లవేళలా తను తన దేవునికి పరిచర్య చేయగలగాలి. మూడవదిగా తన విధేయత వాగ్దానం గురించి, తన చిత్తమేమి లేదు ప్రభువు చిత్తమే జరగాలని వాగ్దానం చేసింది. ఈ మూడు వాగ్దానాలలో తన శరీరము, మనసు, ఆత్మ దేవునికే అర్పితమైనాయి. ఆమె దేవుని సొత్తు, పెండ్లికియ్యబడిన వధువు. రైలులో ప్రయాణిస్తూ డార్జిలింగ్‌కు శెలవు చెప్పి కలకత్తా చేరింది. పది అడుగుల ఎత్తైన ప్రహరీ గోడ వున్న ప్రాంగణము. అదే లొరిటో ఎంటల్లీ. రెండు ఉన్నత పాఠశాలలున్న లొరిటో భవనాలు ఒక స్కూలులో 500 మంది అందరు ఉన్నతమైన కుటుంబాల నుండి వచ్చిన వారు. మరో స్కూలు పిల్లలు మధ్య తరగతి నుండి పైసాలేని అనాథ పిల్లల వరకు ఉండే ఈ స్కూలులోనే సిస్టర్ తెరీసా జాగ్రఫీ, హిస్టరీ బోధించుట మొదలుపెట్టింది. ఆమె చరిత్ర పాఠాలలో ఇండియాలో క్రిస్టియన్ మత చరిత్ర అనేది ఒక భాగము. సెయింట్ థామస్ ఇండియా దేశమునకు క్రీస్తు ప్రభువు పునరుత్థానము తరువాత వచ్చి చైనా వరకు వెళ్ళి తిరిగి ఇండియా దేశంలో హతసాక్షిగా చంపబడి మైలాపూర్‌లో భూస్థాపితం చేయబడినట్లు చరిత్ర చెప్పుచున్నది. 6వ శతాబ్దంలో సిరియా క్రిస్టియన్లు కేరళ రాష్ట్రానికి వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. పోర్చుగల్ దేశస్థుడైన సెయింట్ జేవియర్ 1542 సంవత్సరంలో గోవా వచ్చినట్లు ఖచ్చితంగా తెలుస్తుంది. ప్రొటెస్టంట్లు తరువాత 16వ శతాబ్ధములో బెంగాల్ వచ్చినట్లు వారు బెంగాల్ రాష్ట్రంలో స్థిరపడినట్లు ఆధారాలున్నాయి. విలియమ్‌కేరి కష్టపడి బైబిల్ గ్రంథాన్ని ఇండియాలోని అనేక భాషలలోకి అనువదించినట్లు చరిత్ర చెప్తుంది. 18వ శాతాబ్దం మధ్యలో మిషనరీ సేవ ఎంతో అభివృద్ధి చెందినట్లు చెప్పగలం. అదేవిధంగా 1841 ఆగష్టు 22న లొరిటో సంస్థవారు కలకత్తాలో తమ సేవ చేయుట ఆరంభించారు. అదే సంస్థలో ఆగ్నెస్ చేరి సిస్టర్ తెరీసాగా పనిచేస్తుంది. ఎంత అద్భుతము. ప్రభువు రాజ్య వ్యాప్తి తన శిష్యులకు చెప్పినట్లు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుట మొదలయ్యి వేగమంతమగుచున్నట్లు సిస్టర్ తెరీసా అనుకుంది. 1842 జనవరి 10వ తేదీన లొరిటో సంస్థ స్కూలు, అనాధ శరణా లయం ప్రారంభించారు. వీరి సంస్థలో విద్యనభ్యసించుట ఆనాటి భారతీయులకు అభీష్టమై యున్నది. మొదటి 20 సం॥లలో 42 మంది సిస్టర్లు చనిపోయారు. అయినను విదేశాల నుండి సిస్టర్లు సేవ చేయడానికి వస్తూనే వున్నారు. సిస్టర్ తెరీసా కూడా అదేక్రమంలో వుంది. దేవుని ప్రేమతో ఎంతటి కష్టాన్నైనా అధిగమించేవారు.

సంవత్సరానికోసారి వారి వాగ్దానంలో స్థిరపడడానికి సంవత్సరాంతపు రిట్రీటులో గడిపేవారు. 1932లో సిస్టర్ తెరీసాకు అల్బేనియా నుండి ఉత్తరం వచ్చింది. ఆమె అక్క అగాతాకి ఉద్యోగం వచ్చి లాజరు దగ్గర వుంటున్నట్లు వ్రాశారు. తల్లి ఒక్కతే స్కోపీజే నగరంలో వున్నట్లు తెలిపారు. లాజరు, అగాతా తమ తల్లికి ఎన్నోసార్లు తమ దగ్గరకు రమ్మంటే ఆమె నిరాకరించిందని తెలుసుకుని సిస్టర్ తెరీసా చాలా బాధ పడింది. కాని తన తల్లి ఏనాడు ఎటువంటి విషయంలోను ఫిర్యాదు చేయలేదు గదా ఆగ్నేస్ తన విశ్వాసాన్ని కాపాడు కుంటూ ప్రభువు సేవలో కొనసాగుచున్నందుకు ఎంతో సంతోషిస్తున్నట్లు వ్రాసేవారు. 1932లో భారత స్వాతంత్ర్య ఉద్యమం ఊపందు కుంది. గాంధీ నాయకత్వంలో వేలకు వేలమంది ప్రజలు పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళారు. కాని సిస్టర్ తెరీసా గాంధీగారి ఆలోచనలో ఒకటి నచ్చలేదు. అదేమంటే కులవ్యవస్థను గాంధీగారు సమర్ధించుట. ఆయన సమర్ధించిన కారణమేమంటే కులవ్యవస్థ లేకుంటే భారత సాంప్రదాయం దెబ్బతింటుందని. కొండమీద ప్రసంగం గాంధీగారికి కొట్టినపిండి. ఈ విషయంలో సిస్టర్ తెరీసా గాంధీగారిని మెచ్చుకునేది.

**(సశేషం)**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - న్యాయాధిపతులు

కొంతకాలానికి ఇశ్రాయేలీయులు మరల దేవున్ని మరచి అన్యదేవతలను పూజించగా దేవునికి కోపం వచ్చి వారిని అమ్మోనీయుల చేతికి అప్పగించాడు. వారు ఇశ్రాయేలీయుల్ని 18సం॥లు అణచివేసి వారి మీద అధికారాన్ని చెలాయించారు. అప్పుడు ఇశ్రాయేలీయులు దేవునికి మొరపెట్టి వారి దగ్గర ఉన్న అన్యదేవతలను తీసివేశాక దేవుడు వారి మొర విని గిలాదువాడైన యెఫ్తాను ఎన్ను కున్నాడు. అయితే యెఫ్తా గిలాదుకి ఒక వేశ్య వలన పుట్టిన కుమారుడు. అందుకని గిలాదు కొడుకులు యెఫ్తాను తమలో కలుపుకోక తక్కువగా చూడడంతో యెఫ్తా టోబు దేశము లో కాపురమున్నాడు. అమ్మోనీయులు, ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులపై దండెత్తడానికి గిలాదుకి వచ్చారు. ఇశ్రాయేలీయులు మిస్పాలో ఉన్నారు. అప్పుడు గిలాదు పెద్దలు యెఫ్తాను తమ పక్షాన అమ్మోనీయులతో యుద్ధము చేయడానికి రమ్మన్నారు. అయితే యెఫ్తా నేను మీలో తక్కువ వాడిని కదా! అన్నాడు. అప్పుడు గిలాదు పెద్దలు నువ్వే మా మీద అధికారిగా ఉందువు అన్నారు. అప్పుడు యెఫ్తా యెహోవాకు ప్రార్థన చేసి అమ్మోనీయులను నా చేతికి అప్పగిస్తే నేను యుద్ధం నుండి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు ముందుగా నాకు ఎదురొచ్చిన దానిని నీకు బలిగా ఇస్తానని మ్రొక్కుబడి చేసుకొని మిస్పాకు వెళ్ళగా యెహోవా ఆత్మ యెఫ్తా మీదకు రాగా అమ్మోనీయులను తరిమి కొట్టి, వారి 20 పట్టణాలను ఆక్రమించుకొని ఆనందముగా ఇంటికి రాగానే యెఫ్తా ఒక్కగానొక్క కుమార్తె అతనికి ఎదురు వచ్చింది. యెఫ్తా యెహోవాతో మ్రొక్కుబడి చేసుకొనిన ప్రకారం చేయడానికి యెఫ్తా కూతురు కూడా ఒప్పుకొంది. యెఫ్తా తన మ్రొక్కుబడి చెల్లించాడు. యెఫ్తా 6సం॥లు ఇశ్రాయేలీయులకు అధిపతిగా ఉన్నాడు. ఆ తరువాత చాలా మంది ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతులుగా ఉన్నారు. అయితే ఇశ్రాయేలీయులు మరల దేవుని దృష్టికి దోషులు కాగా దేవుడు ఇశ్రాయేలీయుల్ని 40సం॥లు ఫిలిష్తీయుల చేతికి అప్పగించాడు.




## సమ్సోను

ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయుల్ని ఏలుతున్న కాలంలో జొర్యా అనే పట్టణంలో మానోహ అనే అతను ఉండే వాడు. అతని భార్య గొడ్రాలు. ఒక రోజు దేవుని దూత మానోహ భార్య దగ్గరకు వచ్చి నీకు కొడుకు పుడతాడు. ఆ బిడ్డ పుట్టు వరకు ద్రాక్షారసము కాని, మద్యం కాని తాగవద్దు. అపవిత్రమైన దేనిని తినవద్దని చెప్తాడు. నీకు పుట్టబోవు బిడ్డ దేవునికి నాజీరు చేయబడిన వాడు, అతని తలమీద మంగళకత్తి పడకూడదు. అతడే ఇశ్రాయేలీయుల్ని రక్షిస్తాడు అని చెప్తాడు. దేవుని దూత చెప్పినట్లే మానోహ భార్య ఒక కుమారున్ని కని అతనికి సమ్సోను అని పేరు పెట్టింది. సమ్సోను పెద్దవాడైనప్పుడు తిమ్నాతు అనే ఊరికి వెళ్ళి అక్కడ ఫిలిష్తీయురాలైన ఒక అమ్మాయిని చూసి ఇష్టపడి ఆమెతో పెండ్లి చేయమని తన తలిదండ్రులని అడుగుతాడు. ఫిలిష్తీయులతో సంబంధం వద్దని తలిదండ్రులు చెప్పినా సమ్సోను వినకపోవడంతో చేసేదిలేక సంబంధం మాట్లాడటానికి తిమ్నాతుకు బయల్దేరుతారు. ఆ దారిలో ద్రాక్షాతోటల దగ్గరకు వచ్చినప్పుడు ఒక కొదమసింహం సమ్సోనుకు ఎదురురాగా దేవుని ఆత్మ సమ్సోనును బలపరచగా ఏ

ఆయుధము లేకుండానే ఆ సింహాన్ని చీల్చివేస్తాడు. అయితే ఈ విషయం సమ్సోను ఎవరితో చెప్పలేదు. కొంతకాలం తరువాత ఆ ఫిలిష్తీయురాల్ని తీసుకొనిరాడానికి మరల తిమ్నాతుకు వెళ్తు సింహం కళేబరం కోసం చూడగా అందులో తేనెతుట్టె కనబడింది. ఆ తేనెలో కొంచెం తిని మిగిలినది తన తలిదండ్రులకు తెచ్చి ఇస్తాడు అయితే ఆ తేనె సింహం కళేబరంలో నుండి తీసింది అని వారికి తెలియదు. తరువాత సమ్సోను అక్కడి మర్యాద చొప్పున ఏడు రోజులు విందు చేసినపుడు అక్కడ ఉన్న 30 మంది ఫిలిష్తీ యవ్వనస్థులతో ఒక పొడుపు కథ వేస్తాను, ఆ పొడుపు కథ 7 రోజులలో విప్పితే నేను 30 నారబట్టలు, 30 దుస్తులు మీకు ఇస్తాను, విప్పలేకపోతే మీరు నాకు 30 నారబట్టలు, 30 దుస్తులు ఇవ్వాలి అని అనినపుడు ఆ యవ్వనస్థులు ఒప్పుకొంటారు. అప్పుడు సమ్సోను బలమైన దానిలో నుండి తీపి వచ్చెను తిను దానిలో నుండి తిండి వచ్చెను అని పొడుపు కథ విసిరాడు. అయితే వారిలో ఎవ్వరు ఆ పొడుపు కథను విప్పలేక ఏడవ రోజు సమ్సోను భార్య దగ్గరకు వెళ్ళి ఏలాగైన ఆ పొడుపు కథకు విప్పుడు కథను తెలుసుకొని మాకు చెప్పు లేకుంటే నిన్ను, నీ తండ్రిని అగ్ని వేసి కాల్చి మీ ఆస్తిని ఆక్రమించుకుంటాము అన్నారు దాంతో ఆమె ఆ పొడుపు కథ గురించి సమ్సోనును అడిగింది కానీ సమ్సోను దాని విప్పుడు కథను చెప్పలేదు దాంతో ఆమె విందులో ఏడుస్తు ఉండటంతో సమ్సోను విప్పుడు కథను కథ భావమును ఆమెకు చెప్పాడు. ఆమె ద్వార విప్పుడు కథను తెలుసుకొని ఫిలిష్తీయులు పొడుపు కథను విప్పారు. ముందుగా అనుకున్న ప్రకారం సమ్సోను వారికి 30 నారబట్టలు, 30 దుస్తులు ఇవ్వాలి అయితే వారు తన భార్య ద్వారా భావాన్ని తెలుసుకున్నారని కోపంతో వెళ్ళి అష్కెలోను అనే ప్రదేశానికి వెళ్ళి అక్కడ 30 మందిని చంపి వారిని దోచుకొని ఆ సొమ్ముతో వారికి నారబట్టలు ఇచ్చి కోపంతో అక్కడ నుండి వెళ్ళిపోయాడు.

కొన్ని రోజుల తరువాత సమ్సోను తన భార్యను చూడ డానికి వెళ్ళాడు. అయితే ఆమె తండ్రి ఆమెకు వేరే పెళ్ళి చేసాడు అని తెలుసుకొని కోపంతో 300 నక్కలను పట్టు కొని రెండేసి నక్కల తోకలను కట్టి ముడివేసి, దివిటీలు పెట్టి ఫిలిష్తీయుల గోధుమ చేలలోనికి వదిలాడు. ఆ నక్కలు పైరును, ద్రాక్షతోటలను, ఒలీవల తోటలను తగులబెట్టాయి. దాంతో ఫిలిష్తీయులు దీనంతటికి కారణం సమ్సోను అని తెలుసుకొని, సమ్సోను భార్యను ఆమె తండ్రిని చంపేస్తారు. తన భార్యను చంపేశారని తెలిసి ఫిలిష్తీయులలో చాలా మందిని చంపుతాడు. అయితే ఆ కాలంలో ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులపై అధికారులుగా ఉండేవారు కాబట్టి వారు ఇశ్రాయేలీయులపై దండెత్తడానికి రాగా ఇశ్రాయేలీయుల పెద్దలు సమ్సోనును తాళ్ళతో కట్టి ఫిలిష్తీయులకు అప్పగిం చారు. దేవుని ఆత్మ సమ్సోను పైకి బలంగా రావడంతో ఆ తాళ్ళను తెంచుకొని ఏ ఆయుధం లేకుండా గాడిద పచ్చి దవడ ఎముకతో 1000 మందిని చంపుతాడు. ఆ తరువాత సమ్సోను గాజా అనే ఊరిలోని ఒక వేశ్య ఇంటికి వెళ్తున్నా డని ఫిలిష్తీయులకు తెలిసి ఆ పట్టణ ద్వారం దగ్గరే సమ్సోనును పట్టుకోవాలని కాపు కాశారు అయితే సమ్సోను ఆ పట్టణ ద్వారాన్ని ఊడబెరికి అక్కడ నుండి వెళ్ళిపోతాడు.

ఆ తరువాత శోరెకు లోయలో ఉండే దెలీలా అనే ఆమెను ఇష్టపడతాడు. ఈ విషయం తెలుసుకున్న ఫిలిష్తీయుల సర్దారులు దెలీల దగ్గరకు వచ్చి ఎలాగైన సరే సమ్సోను బలము ఎక్కడ ఉందో తెలుసుకొని మాకు చెప్తే మాలో ప్రతి ఒక్కరు నీకు 1100 వెండి నాణెలు ఇస్తాము అని చెప్పినపుడు దెలీల ఒప్పుకొని ఆ రోజు నుండి ప్రతిరోజు సమ్సోను బలము ఎక్కడ ఉందని అడుగుతూ ఉండేది. తనను ఏడు నిరవంజి చువ్వలతో కట్టేస్తే తన బలము పోతుందని సమ్సోను చెప్తాడు. సమ్సోను నిద్రపోయాక అతనిని నిరవంజి చువ్వలతో కట్టేసి సమ్సోను ఫిలిష్తీయులు నీ మీదకు వచ్చారు అని అరవగానే ఆ నిరవంజి చువ్వలను చాలా తేలికగా తెంపివేసి లేచెను. అప్పుడు దెలీలా మరల సమ్సోనును తన బలము ఎక్కడ ఉందో చెప్పమని అడిగింది అప్పుడు సమ్సోను పేనిన క్రొత్త తాళ్ళతో తనను కట్టేస్తే తన బలము పోయి తను కూడ అందరిలా బలహీనుడ నౌతాను అని చెప్తాడు. దెలీలా పేనిన క్రొత్త తాళ్ళతో సమ్సోనును కట్టేసి ఫిలిష్తీయులు వస్తున్నారు అని అరవగానే సమ్సోను ఆ తాళ్ళను నూలుపోగులను తెంచినట్టు తెంపి

**...మిగతా 15వ పేజిలో**

# చరిత్రలో నమోదు కాని ఒకరోజు


## (బైబిలు సత్యం అని రుజువు చేసిన నాసా శాస్త్రవేత్తలు)

సర్వసృష్టికర్తయైన దేవుడు లేడని తలంచే కొందరు శాస్త్రజ్ఞులు, బైబిలు సత్యజ్ఞానమని గ్రహింపలేని కొందరు విజ్ఞులకు, ఆయన అద్భుత శక్తి ప్రభావములను, ఆయన స్వాభౌమత్వమును ఋజువు పరిచే సంఘటన ఇటీవల నాసా (అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం)లో జరిగింది. నాసా స్పేస్ ప్రోగ్రాం కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న హెరాల్డ్ హిల్ ఆ విషయాన్ని ఈ విధంగా వెల్లడించారు. కొందరు అంతరిక్ష వ్యోమగాములు మరియు శాస్త్రవేత్తలు మేరీల్యాండ్‌లోని పరిశోధనా కేంద్రంలో కొన్ని కంపూటర్లు పరిశోధనలు చేస్తున్నారు. రాబోయే 100 మరియు 1000 సంవత్సరాలలో సూర్య చంద్ర నక్షత్రాల మరియు గ్రహాల కదలికలు, వాటి వాటి స్థానచలనాలు, కంప్యూటర్ ద్వారా అంచనాలు వేయడమే వాళ్ళ పరిశోధన. రాబోయే శతాబ్దాలలో ఆకాశ నక్షత్ర స్థానాలను అంచనా వేయడం చాలా కీలకమైన అంశం. ఎందుకంటే ఈ కీలక అంచనాల ఆధారంగానే కొన్ని వందల మానవ నిర్మిత శాటిలైట్స్ వాటి నిర్దిష్టమైన కక్ష్యలలో అంతరిక్షంలో పని చేస్తుంటాయి. ఈ అంచనాలు సెకండ్లు, మిల్లీ సెకండ్లుతో సహా చాలా ఖచ్చితంగా ఉండాలి. లేకపోతే శాటిలైట్లు అంతరిక్షంలో గ్రహాలను ఢీకొనే భయంకర విపత్తు కలిగే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో గ్రహాల కదలికలు, వాటి స్థానాలను లెక్కించే ప్రక్రియలో జరిగిపోయిన కాల పరిస్థితులపై కూడా శాస్త్రవేత్తలు ఆధారపడతారు. గడచిన కొన్నివేల సంవత్సరాలలో గ్రహాలు ఏ దినాన ఏ స్థానంలో ఉన్నాయో ఖచ్చితంగా లెక్కగట్టగలిగే శక్తివంతమైన కంపూటర్లు నాసా కేంద్రంలో ఉన్నాయి. తమ వద్దగల డేటా ఆధారంగా ఈ లెక్కలు కడుతున్న సమయంలో ఒక దినాన ఒక రెడ్ సిగ్నల్ కనిపించింది. ఒకటికి రెండుసార్లు అనేకసార్లు తిరగేసినా ఈ మిస్టరీ ఏమిటో అంతుపట్టలేదు సైంటిస్టులకు. అంటే కాలగమనంలో ఒక దినము నమోదు కాకుండా పోయింది. ఇది అసాధ్యం అని శాస్త్రవేత్తలు తర్జనభర్జన పడ్డారు.

ఆ శాస్త్రవేత్తల బృందంలో ఉన్న ఒక క్రైస్తవ శాస్త్రవేత్తకు అకస్మాత్తుగా ఒక విషయం జ్ఞాపకానికి వచ్చింది. 'సండే స్కూలులో ఒక కథ చెప్పేవారు, సూర్యుడు ఒకరోజు అస్తమించ కుండా ఆగిపోయాడని..' అదే సంగతి తోటి శాస్త్రవేత్తలకు చెప్పాడు. అసంభవం అని తలలు అడ్డంగా ఊపుతున్న వారికి బైబిల్ తెరచి యెహోషువ గ్రంథంలోని వాక్యం చదివి వినిపించాడు. 'యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట అమోరీయులను అప్పగించిన దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ యెహోవాకు ప్రార్ధన చేసెను. సూర్యుడా నీవు గిబియోనులో నిలువుము, చంద్రుడా, నీవు అయ్యాలోను లోయలో నిలువుము. జనులు తమ శత్రువుల మీద పగతీర్చు కొను వరకు సూర్యుడు నిలిచెను, చంద్రుడు ఆగెను' అను మాట యాషారు గ్రంథంలో వ్రాయబడియున్నది గదా! సూర్యుడు ఆకాశ మధ్యమున నిలిచి యించుమించు ఒకనాడెల్ల అస్తమింప త్వరపడలేదు. యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినము వంటి దినము దానికి ముందుగాని దానికి తరువాత గాని యుండలేదు (యెహోషువ 10:12-14). వాక్యం స్పష్టంగా ఉంది. కాలం తన పరుగులో ఒక దినం ఆగిందని, సూర్యుడు దేవుని మాటకు లోబడి ఒక రోజంతా అస్తమించలేదని, సత్యవాక్యమునే కంప్యూటర్లు సమర్ధిస్తున్నాయి. ఆశ్చర్యచకితులైన నాసా శాస్త్రవేత్తలు మరింత పరిశోధనలు చేయగా 'ఆగిపోయిన సమయం' 23 గంటల 20 నిమిషాలు అని మాత్రమే తేలింది. ఇదేమిటి 24 గంటలు కదా ఉండాలి? అని వారు మళ్ళీ బైబిలు చూడగా ఒక చిన్నమాట వారిని మరింత అబ్బుర పరచింది. 13వ వచనం 'ఇంచుమించు ఒకనాడెల్ల అంటే ఖచ్చితంగా 24 గంటలు కాదు గాని యించుమించు అనగా 23 గంటల 20 నిమిషాలు మాత్రమే సూర్యుడు ఆగిపోయాడు. మరి ఇంకా 40 నిమిషాలు తేడా సరిచేయబడనట్లయితే ఆకాశంలో ప్రమాదాలు తప్పవు! శాస్త్రవేత్తలు మరల బైబిల్ వెతికారు. మతిపోయే మరొక సత్యం 2రాజుల గ్రంథంలో కనుగొన్నారు. అది హిజ్కియాకు మరణకరమైన రోగం కలుగగా యెషయా యెహోవాను ప్రార్థింపగా ఆయన ఆహాజు గడియారపు పలక మీద పదిమెట్లు ముందరికి నడిచిన నీడ పది మెట్లు వెనుకకు తిరిగి పోవునట్లు చేసెను (2రాజులు 20:1-11). గడియారపు పలక మీద 10 మెట్లు (డిగ్రీలు) లెక్కగడితే ఖచ్చితంగా 40 నిమిషాల సమయం! యెహోషువ కాలంలో 23 గంటల 20 నిమిషాలు, హిజ్కియా కాలంలో 40 నిమిషాలు వెరసి 24 గంటలు. ఇది దేవుని అద్భుత శక్తి.

**11వ పేజీ తరువాయి....**
కుమారుడు దేవుని సత్యాలను అనేకులకు చెప్పి అనేకులను దేవుని వైపు మళ్ళించాలని మార్టిన్‌లూథర్ అనే పేరు ఇచ్చాడు. ఇప్పుడు మా ఇద్దరు కుమారులు దేవుని కొరకు బలమైన వీరులుగా తర్ఫీదు పొందుతూ వున్నారు. అమెరికాలోని మోంటానా లేక్‌సైడ్ అనే ప్రాంతంలో ట్రైనింగ్ చేస్తూ సువార్త ప్రకటిస్తూ అందరి దయ పొందుతూ దేవునిలో ఎదుగుతున్నాడు. జూన్ 10న ఓక్రాన్ అనే దేశానికి సువార్త అందని ప్రాంతాలకు వెళ్ళి సేవ చేయడానికి వెళుతున్నాడు. తల్లిదండ్రులమైన మేము మా ఇద్దరి కుమారులనుబట్టి ఎంతో సంతోషిస్తున్నాము. మా కుటుంబం అంతా దేవుని సేవలో వుండుటకు ఎంతో అతిశయిస్తున్నాము. దేవునికి అసాధ్యమైనది ఏదైనా కలదా సర్వశక్తునికి అసాధ్యమైనది ఏదియు లేదు. ప్రార్థన చేయటం మన వంతు, అద్భుతాలు చేయటం దేవుని వంతు.

ఎంత సమయం అయినా భయపడవద్దు. దేవుని సమయం వచ్చేవరకు పట్టుదలతో విశ్వాసంతో దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని నమ్మి ఎత్తిపెట్టి ప్రార్థించు. ఇయనను నమ్మిన వారు సిగ్గుపడరు. సిగ్గుపడకుండా చేస్తాడు మన దేవుడు. మా బిడ్డలను గురించి సంఘంలో, బంధువుల మధ్య ఏమి చేస్తాడో అని ఆలోచిస్తూ దిగులుపడే వాళ్ళము గాని ఈ రోజు మా బిడ్డలు దేవుని సేవలో అమెరికా దేశంలో వున్నారు అని సంతోషంగా చెప్పగలుగుతూ వున్నాము. మా దుఃఖాన్ని సంతోషం, కన్నీటిని నాట్యంగా ఆయన మార్చాడు. నూతనమైన కార్యము జరిగించాడు. సాహసకార్యము జరిగించాడు. ఆయన మా పక్షముగా వున్నాడు అని మరోమారు నిరూపించారు. బిడ్డల కొరకు ప్రార్థించండి. విసుగక ప్రార్థించండి. సమస్త మహిమ ఘనత ప్రభావములు ప్రభువుకు చెల్లును గాక! ఆమెన్!




## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

**మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.**


గమనిక

GNM మరియు B.Sc. Nursingలలో ఖాళీలు కలవు. మీ పిల్లలను చేర్చాలనుకొనే వారు వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేసి మీ సీటు రిజర్వ్ చేసుకోండి

**9676340371, 9704255416**


## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి
Read Our Internet Edition @
**www.holinessmagazine.com**

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింధియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |

| | | |
|---|---|---|
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. | 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. | 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. | 100 |
| **మే నెలలో చందాకట్టిన వారు** | | |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. | 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**


## బైబిల్ క్విజ్-40 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం),తూ.గో.జిల్లా
3) **శ్రీమతి గ్రేస్‌మంజుల,** బెంగుళూరు
4) **శ్రీ టి.నాగార్జున,** హుజురాబాద్, కరీంనగర్.జిల్లా
5) **శ్రీ పి. చిన్నారావు,** విజయవాడ
6) **శ్రీమతి. జి.రోజమ్మ,** వేటపాలెం, ప్రకాశం జిల్లా
7) **శ్రీ కె. లోకేష్,** భద్రాద్రి,కొత్తగూడెం
8) **కుమారి సి.షెఫెల,**దొనకొండ, ప్రకాశం జిల్లా
9) **శ్రీమతి.ప్రేమలత,** మదనపల్లె, చిత్తూరుజిల్లా
10) **శ్రీమతి.సూసన్ వెస్లీ,** ఆకివీడ, ప.గో.జిల్లా
11) **వై శామ్యూల్,** పులివెందుల, కడప జిల్లా
12) **పాస్టర్ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా
13) **యం. మధు,** తక్కెళ్ళపాడు, నల్గొండ జిల్లా
14) **టి. మరియబాబు,** గొట్టిపాడు, బల్లికురవ(మం), ప్రకాశంజిల్లా
15) **జె. అశోక్,** తుంగతుర్తి, సూర్యపేట జిల్లా
16) **బి. వినయ్,** దొనకొండ, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **"నాజరు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**టి. మరియబాబు,** గొట్టిపాడు, బల్లికురవ(మం), ప్రకాశంజిల్లా

## ఈ నెల ప్రశ్న - జూన్-2018

**హామాను భార్య పేరేమిటి?** (ఎస్తేరు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది **లోపు ఈనెల ప్రశ్న (మే) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో **SMS** ద్వారా 9440217726 నంబరుకి పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**మే నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : ఏలూలు (నెహెమ్యా 6:15)

1) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
2) శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా
3) కుమారి సి.షెఫెల,దొనకొండ, ప్రకాశం జిల్లా
4) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, తూ.గో.జిల్లా
5) శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా
6) శ్రీపాస్టర్ జె.జయరాములు, కాకినాడ, తూ.గో.జిల్లా
7) శ్రీటి.మరియబాబు, గొర్రెపాడు, బల్లికురవ(మం),ప్రకాశం జిల్లా
8) శ్రీ టి.నాగార్జున, హుజురాబాద్, కరీంనగర్.జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీ టి.నాగార్జున, హుజురాబాద్, కరీంనగర్.జిల్లా**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 41

యెషయా 31 నుండి 50 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఆయన(యెహోవా) కొలిమి ఎక్కడున్నది? (యెషయా 31అ)
2. ఏది సమాధానము కలుగజేయును? (32అ)
3. వణకు ఎవరిని పట్టెను? (33అ)
4. యెహోవా బలి ఎక్కడ జరిగించును? (34అ)
5. యెహోవా విమోచించిన వారు ఎక్కడికి వచ్చెదరు? (35అ)
6. హిజ్కియా చేత మోసపోకుడి అన్నది ఎవరు? (36అ)
7. సన్హెరీబును చంపిన అతని కుమారులు ఏ దేశమునకు పారిపోయారు?(37అ)
8. "సజీవులు సజీవులే గదా నిన్ను స్తుతించెదరు" రిఫరెన్స్ ఏమిటి? (38అ)
9. జనులు ఎటువంటి వారు? (39అ)
10. ఎవరు తప్పక తొట్రిల్లుదురు? (40అ)
11. నీళ్ళు వెదకుచున్నది ఎవరు? (41అ)
12. "నా సేవకుడు తప్ప మరి ఎవడు గుడ్డివాడు" రిఫరెన్స్ ఏమిటి? (42అ)
13. దేవుడు ఎవరిని దూషణపాలు చేసెను ? (43అ)
14. యెహోవా ఎవరిని విమోచించును? (44అ)
15. ఆకాశమండలము ఏమి కురిపించును? (45అ)
16. ఉద్దేశించియున్నాను------.పూరించుము?(46అ)
17. నీ ---నీ--- నిన్ను చెరిపివేసెను. పూరించుము? (47అ)
18. ఎవరికి నెమ్మది ఉండదు?(48అ)
19. ఎవరి కొరకు కనిపెట్టువారు అవమానమునొందరు? (49అ)
20. నా గద్దింపుతో ---ను ఎండజేయుదును. పూరించుము? (50అ)

**గమనిక :**- మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-41"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"గోత్రకర్త" (యాకోబు కథ)**
**అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## బైబిల్ క్విజ్ - 40 జవాబులు

**1.**ఏడు (యెషయా 11:15) **2.**ఆయన క్రియలను (12:4) **3.**ఓఫీరు (13:12) **4.**దుష్టుల (14:20) **5.**నిమ్రీము (15:6) **6.**కృప (16:5) **7.**మానవులు (17:8) **8.**సీయోను (18:7) **9.**ఐగుప్తు (19:19) **10.**3సం॥లు (20:3) **11.**కేదారు (21:16) **12.**ఎల్యాకీము (22:20) **13.**70సం॥లు (23:15) **14.**సూర్యుని (24:23) **15.**బలాత్కారుల (25:5) **16.** దుష్టులకు(26:10) **17.**యెరూషలేములో (27:13) **18.** విశ్వసించువాడు (28:16) **19.** పరిహాసకులు (29:20) **20.** మొలెకు దేవతకు (30:33)